


www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 17 జూన్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 86 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## దేశంలో 15 ఏళ్ల తర్వాత జన గణన



# నేటినుంచే రైతు భరోసా అందజేత

-రైతు ఖాతాల్లో నేరుగా నగదు జమ
-ఎకరాలతో సంబంధం లేకుండా అందరికీ వర్తింపు
-సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ





**హైదరాబాద్,జూన్16:** తెలంగాణ రైతులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త చెప్పారు. రైతు భరోసాకు సంబంధించిన నగదు.. రైతుల ఖాతాల్లో వేస్తున్నట్లు వెల్లడించారు. జూన్ 16వ తేదీ హైదరాబాద్ పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంలో జరిగిన మంత్రుల సమావేశంలో ఈ విషయాన్ని స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. జూన్ 17వ తేదీ.. మంగళవారం నుంచి రైతు బ్యాంక్ ఖాతాల్లో.. రైతు భరోసా డబ్బులు జమ చేయనున్నట్లు చెప్పారాయన. ఎకరాలతో సంబంధం లేకుండా.. అంటే ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేశారు సీఎం. ఎకరాలకు సీలింగ్ అంటూ ఏమీ లేదని.. ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు రైతు భరోసా డబ్బులు వేయనున్నట్లు వెల్లడించారు. ఎకరాలతో సంబంధం లేకుండా రైతులందరికీ ఒకే విడుతలో రైతు భరోసా సొమ్ము జమ చేస్తామని చెప్పారు. మంత్రులంతా గ్రామాల బాట పట్టాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ బలంగా ఉన్న జిల్లాల్లో స్థానిక మంత్రులు, ఇన్ చార్జి మంత్రులు కోఆర్డినేట్ చేసుకుంటూ ముందుకు సాగాలని అన్నారు. ఈ నెల చివరి వరకు ప్రభుత్వ పథకాల పై విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఇదిలావుంటే రైతు భరోసా నిధులను రేవంత్ ప్రభుత్వం ఇవాళ(సోమవారం) విడుదల చేసింది. రైతు నేస్తం వేదిక నుంచి ఆన్‌లైన్ మీట

# బీఆర్ఎస్ పదేళ్ల విధ్వంసం

సిరిచేసేందుకు రోజుకు 18గంటల కష్టం
రైతునేస్తం కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి
రైతులకు కాంగ్రెస్‌తో విడదీయరాని బంధం ఉందన్న భట్టి

రంగారెడ్డి,జూన్16 : రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రైతువేదికల్లో 'రైతునేస్తం' కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రగనర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దాదాపు 1500 మంది రైతులు పాల్గొన్నారు. యూనివర్సిటీ ఆడిటోరియం నుంచి మరో 1034 రైతువేదికల్లో రైతునేస్తం కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రైతులతో ముచ్చటించారు.




# ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు

ఇప్పటికే 14 కేసులు..మరో 1400 కేసులు పెట్టుకో
ఆనాడు తెలంగాణ కోసం జైలుకెళ్లాం
నీ ఉడుత ఊపులకు ఎట్టి పరిస్థితుల్లో భయపడం
తెలంగాణ భవన్‌లో మీడియాతో కెటిఆర్



హైదరాబాద్,జూన్16: సీఎం రేవంత్‌రెడ్డి గుర్తు పెట్టుకునేలా ... స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఫుట్‌బాల్ ఆడాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఫార్ములా ఈ కేసులో ఏసీబీ విచారణ అనంతరం ఆయన తెలంగాణ భవన్‌లో మాట్లాడారు. ఇలాంటి కేసులు పెట్టి ఏదో సాధిస్తానని రేవంత్‌రెడ్డి అనుకుంటున్నడు. రేవంత్‌రెడ్డికి చెప్పేది ఒక్కటే. నాపై ఇప్పటి వరకు 14 కేసులు పెట్టారు. ఇంకో 1400 కేసులు పెట్టుకో.. అవసరమైతే జైలులో పెట్టుకో. ఏమన్న చేసుకో. భయపడేది లేదన్నారు. తెలంగాణ కోసం ఆనాడు జైలుకు పోయినం. అవసరమైతే తెలంగాణ ప్రతిష్టను పెంచేందుకు తీసుకున్న నిర్ణయం వల్ల జైలుకు వెళ్లాల్సి వస్తే

# స్థానిక ఎన్నికలపై త్వరలోనే స్పష్టత

జైలుకు పోవాలన్న తొందరలో కెటిఆర్
మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు

ములుగు,జూన్16: స్థానిక ఎన్నికల నిర్వహణపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందని రాష్ట్ర మంత్రి సీతక్క అన్నారు. సోమవారం నిర్వహించిన కార్యకర్తల మీటింగ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల విషయంలో త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశం ఉందని మంత్రి తెలిపారు.



# హైదరాబాద్‌కు వస్తున్న విమానానికి బాంబు బెదిరింపు

విచారణ చేపట్టిన అధికారులు




# బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు

ఐదుగురు మృతి.. పలువురికి గాయాలు



# నేటినుంచే రైతు భరోసా అందజేత

ొక్కి రైతుల బ్యాంకు ఖాతాల్లో నిధులు జమ చేశారు. 9 రోజుల్లో రూ.9వేల కోట్లు రైతు భరోసా ిధులు జమ చేస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రైతును రాజుగా ేయడమే కాదు.. వ్యవసాయాన్ని పండుగ చేస్తామని ఉద్ఘాటించారు. రైతు భరోసా వేయగానే విస్తృత ్రచారం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఎన్ని కష్టాలు ఎదురవుతున్నా అన్నదాతలకు ండగా నిలుస్తున్నామని తెలిపారు. 18 నెలల్లో రైతాంగం కోసం రూ.లక్ష కోట్లు కేటాయించామని ెప్పుకొచ్చారు. రుణమాఫీ చేయకుండా రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆయన ండిపడ్డారు. తమ ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నామని స్పష్టం ేశారు. రుణమాఫీపై ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవాళు రైతుల పేరుతో నాటకాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. వరి సాగు వేస్తే ఉరి వేసుకోవాల్సిందేనని ాజీ సీఎం కేసీఆర్ గతంలో చెప్పారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు రైతు పండించిన చివరి ంజ వరకూ ధాన్యం కొనుగోలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజాప్రతినిధులు గెలవాలంటే రైతన్నల ఆశీర్వాదం తప్పనిసరిగా ఉండాల్సిందేనని.. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అన్నదాతల అందరి ఖాతాల్లో తొమ్మిది రోజుల్లోనే రైతు భరోసా డబ్బు మొత్తం జమ చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రైతులు పంట పండించే ప్రతి ఎకరాకు రైతు భరోసా వేస్తామని అన్నారు. రైతుల కోసం ప్రతి సంవత్సరం రూ. 70 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. కాంగ్రెస్, వ్యవసాయానికి విడదీయరాని అనుబంధం ఉందని ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్ల పంట పరిహారం గురించి ఎందుకు పట్టించుకోలేదని మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నించారు. మంగలవారం నుంచే రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా వేస్తున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఎంత కష్టమైనా వెంటనే రైతుల

ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారని అన్నారు. దేశంలో నంబర్‌వన్‌గా తెలంగాణ రైతులను నిలిపే బాధ్యతను రేవంత్ సర్కార్ తీసుకుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ పదేళ్ల విధ్వంసం

ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల ాగేశ్వరరావు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1600 రైతువేదికల్లో సీఎం ార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ప్రత్యక్షప్రసారం చేసింది.

ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ..బీఆర్ఎస్ చేసిన విధ్వంసం పదేళ్లు కోలుకోలేనిదన్నారు ాళ్లు చేసిన తప్పులు సరి చేయడానికి రోజుకు 18 గంటలు పనిచేస్తున్నామని చెప్పారు. ైతులను కాదనుకున్న వారు అధికారంలోకి రాలేరని చెప్పారు. రైతుల ఆశీర్వాదం ఉంటేనే ాలకుల కుర్చీలు పదిలంగా ఉంటాయన్నారు. సర్పంచ్ నుంచి సీఎం వరకు ఏ పదవి ావాలన్నా రైతులకు అండగా నిలవాల్సిందేనని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే ాజులని అన్నారు. 18 నెలలుగా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వీధి నాటకాలు ఆడుతున్నారు. గత ీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్పుల కుప్పగా మార్చింది. బీఆర్ఎస్ చేసిన విధ్వంసం పదేళ్లు కోలుకోలేనిది. రైతు ుణమాఫీపై మాట నిలబెట్టుకున్నాం.గత పాలకులు వరి వేస్తే ఉరి అన్నారు. మేం వడ్లు ండించిన

ైతులకు 500 బోనస్ ఇస్తున్నాం. రైతును రాజును చేయడమే కాదు..వ్యవసాయాన్ని పండుగ ేస్తామన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తున్నాం. మద్దతు ధరతో ధాన్యం కొంటున్నాం. న్న వడ్లతో పేదల కడుపు నింపుతున్నాం. దేశంలో వరి పండించడంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. సర్పంచ్ లకు గత ప్రభుత్వమే బకాయి పడింది. గత ప్రభుత్వ బకాయిలు ెల్లిస్తున్నాం . రైతుల కోసం ఇప్పటి వరకు లక్ష కోట్లు ఖర్చు చేశామని సీఎం రేవంత్ రెడ్డి ెప్పారు. రైతు భరోసా,రుణమాఫీ, రైతుల సమస్యలు,సన్నవడ్ల బోనస్ పై రైతులను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా సన్న బియ్యం,రైతు భరోసా,బోనస్ పై ఆనందం వ్యక్తం చేశారు. ఇవాళే రైతు భరోసా నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఎకరాల వారీగా కాకుండా అర్హులైన వారందరికీ ఒకేసారి రైతుభరోసా ఇస్తామన్నారు. ' 1 కోటి 49 లక్షల 35 వేల ఎకరాలకు రైతు భరోసా నిధులు వేస్తాం. పరిమితి లేకుండా అర్హులైన ప్రతిరైతుకు రైతుభరోసా ఇస్తున్నాం. ఎన్నికరాలు ఉన్నా అన్ని భూములకు సాయం అందజేస్తాం. 9 రోజుల్లోనే అందరికీ రైతుభరోసా పూర్తి చేస్తాం' అని భట్టి తెలిపారు. కాంగ్రెస్ కు వ్యవసాయానికి విడదీయరాని సంబంధం ఉందన్నారు. రైతుల కోసం కాంగ్రెస్ ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నాను. హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని అగ్రి వర్సిటీలో రైతు నేస్తం ప్రారంభం సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. కాంగ్రెస్ అంటేనే రుణమాఫీ,మద్దతు ధర, బోనస్,. కాంగ్రెస్ అంటేనే ఉచిత కరెంట్. కాంగ్రెస్ కు రైతులకు విడదీయరాని సంబంధం ఉంది. 1034 వేదికల్లో రైతు నేస్తం ప్రోగ్రాం. రైతుల కోసం ఎన్నో పథకాలు అమలు చేశాం. అధికారంలోకి రాగానే రైతుల రుణమాఫీ చేశాం. రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నాం. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంట నష్టపోతే రైతులకు పరిహారం ఇవ్వలేదు. ఐదేళ్లలో రైతుల కోసం మూడున్నర లక్షల కోట్లు ఖర్చు చేస్తాం. ఆర్థిక పరమైన ఇబ్బందులున్నా ఒక్క పథకాన్ని ఆపలేదు. సీఎం రేవంత్ రైతు భరోసా నిధులు ఇక్కడి నుంచే రిలీజ్ చేస్తారు. ఎన్ని ఎకరాలున్నా వ్యవసాయ యోగ్యమైన భూములకు పూర్తి స్థాయిలో రైతు భరోసా ఇస్తామన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. 9 రోజుల్లో ప్రతి రైతులందరి ఖాతాలో డబ్బులు పడతాయని చెప్పారు.

# స్థానిక ఎన్నికలపై త్వరలోనే స్పష్టత

ాలుగు నుంచి ఐదు రోజుల్లో పూర్తి వివరాలు బయటకు వస్తాయి. నోటిఫికేషన్ గురించి ఇప్పటివరకు ెవరూ అధికారికంగా ప్రకటన చేయలేదు. అలాగే తాను కూడా ఎటువంటి తప్పుడు ప్రకటన ివ్వలేదు.. నా మాటల్లో మార్పు లేదని స్పష్టతనిచ్చారు. ఈ అంశంపై పూర్తి అవగాహన వచ్చే వకాశముందని మంత్రి తెలిపారు. ఎన్నికలపై పార్టీ శ్రేణుల అభిప్రాయాలు తీసుకొని ముందుకు ాగుతామని, అన్ని వర్గాలను ప్రతినిధ్యం కలిగించేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. ది ఇలా ఉండగా.. మంత్రి సీతక్క మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే ేటీఆర్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. కేటీఆర్ జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారు.. వీలైనంత ్వరగా జైలుకు పంపించాలని మా సీఎంను రెచ్చగొడుతున్నారు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ఉంది.. ివిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకుంది.. నేను వెనకబడ్డా అని కేటీఆర్ కూడా జైలుకు వెళ్లే థకం రచించాలని అనుకుంటుంన్నాడు. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నాడు. ఏదో ఆశించి కేటీఆర్ ైలుకు పోవాలను కుంటుంన్నాడని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు హాట్ టాపిక్ ా మారాయి.కేటీఆర్‌కు జైలుకు పోవాలని కుతూహలంగా ఉన్నారని ఎద్దేవా చేశారు. వీలైనంత త్వరగా ైలుకు పంపించాలని సీఎం రేవంత్ రెడ్డిని రెచ్చగొడుతున్నారని అన్నారు. కేటీఆర్, కవిత మధ్య పోటీ ుందని తెలిపారు. కవిత జైలుకు పోయివచ్చి బీసీ ఎజెండా ఎత్తుకున్నారని.. తాను వెనకబడ్డానని భావించి కేటీఆర్ కూడా జైలుకు పోయి పథకం రచించాలని అనుకుంటున్నారని సెటైర్ విసిరారు. కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఏదో ఆశించి కేటీఆర్ జైలుకు పోవాలని అనుకుంటున్నారన్నారు. తోడేళ్ళలా దోచుకుని... ఇప్పుడు వినయం ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. 'కేటీఆర్ పొగరుతో మాట్లాడుతున్నారు .. మా సీఎం పౌరుషంతో మాట్లాడుతున్నారు' అని అన్నారు. కేటీఆర్ వ్యవహారాన్ని దర్యాప్తు సంస్థలే చూసుకుంటాయని తెలిపారు. ఈరోజు ముఖ్యమంత్రి అధ్యక్షతన ఐసీసీసీలో జరుగనున్న మంత్రివర్గ సమావేశంలో పంచాయతీ ఎన్నికలపై స్పష్టత వస్తుందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.కాగా.. ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ ఎదుట విచారణకు హాజరయ్యారు మాజీ మంత్రి కేటీఆర్. విచారణకు ముందు కేటీఆర్ ఆసక్తికర ట్వీట్ చేశారు. ఇప్పటికి మూడు సార్లు విచారణకు పిలిచారని, ముప్పైసార్లు విచారణకు పిలిచినా హాజరవుతానన్నారు. తనను ఏసీబీ విచారణకు పిలిచి రాక్షసానందం పొందుతున్నారని, అవసరమైతే తనను అరెస్ట్ కూడా చేయొచ్చంటూ వ్యాఖ్యలు చేశారు. అయినప్పటికీ తనకు జైలు, కేసులు కొత్తేమీ కాదని తెలంగాణ ఉద్యమ సమయంలో జైలుకు వెళ్లి వచ్చానంటూ మాజీ మంత్రి ట్వీట్ చేశారు. జైలు గురించి కేటీఆర్ చేసిన ఈ వ్యాఖ్యలపైనే మంత్రి సీతక్క సెటైరికల్ కామెంట్స్ చేశారు.

# ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదు

యపడేటోడు ఎవడూ లేడు. నీ ఉడుత ఊపులకు ఎట్టి పరిస్థితుల్లో భయపడమని అన్నారు. ిట్టినాయుడు రాసిచ్చిన ప్రశ్నలు తప్పా ఏం విషయం లేదని కెటిఆర్ విమర్శించారు. ఫార్ములా ఈ ేసులో ఆయన ఏసీబీ విచారణకు హాజరయ్యారు. అనంతరం తెలంగాణ

వన్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌కు వచ్చిన నేతలతో మాట్లాడారు. 'ఈ ార్ములా కార్ రేస్‌పై చర్చ పెట్టాలని అడిగితే రేవంత్‌రెడ్డి పారిపోయిండు. ఫార్ములా-ఈ రేస్‌పై నేనేదో ప్పు చేసిన.. కేసీఆర్ ప్రభుత్వం ఏదో తప్పు చేసిందని అంటున్నవ్ కదా.. దమ్మొంటే చర్చపెట్టు సెంబ్లీలో పట్టుపడితే పారిపోయిండు. నాలుగు గోడల మధ్యల ఎందుకు.. నాలుగు కోట్ల మంది ుందు మాట్లాడుదామంటే పారిపోయిండు. పోనీ ఇట్ల కాదు బద్నాం క్యాంపెయిన్ ఎన్ని రోజులు డుపుతవ్..? ఈ దేశంలో ఏ రాజకీయ నాయకుడు అడగని విధంగా నేను అంటున్నా.. నువ్వు ుందుకు రా నేను తప్పు చేయలేదు. నిజాయితీకి ధైర్యం ఎక్కువ కాబట్టి.. అవసరమైతే లై డిటెక్టర్ రీక్ష చేయించుకుంటా.. నువ్వు కూడా రా అంటే పత్తా లేడు' మండిపడ్డారు. అయినా, మళ్లీ ిచారణకు వెళ్లాను. న్యాయస్థానాలపై నమ్మకం ఉన్న వ్యక్తులుగా ఎన్నిసార్లు పిలిచినా వస్తా అని ెప్పినా. పొద్దున నుంచి తొమ్మిది గంటలు ఒకటే ప్రశ్న.. అటు తప్పి.. ఇటు తిప్పి అడుగుడు. ఇక్కడి ుంచి ఎట్టి పరిస్థితుల్లో ఫార్ములా ఈ రేస్ పోవద్దని.. మొదటి సంవత్సరం విజయవంతంగా ిర్వహించిన తర్వాత.. రెండో సంవత్సరం కూడా ఇక్కడే ఉండాలని.. ప్రభుత్వపరంగా విధానపరమైన ిర్ణయం తీసుకున్నాం. తీసుకొని మరి కొంత డబ్బులు చెల్లించాం. ఒక్క రూపాయి కాదు పైసా అవినీతి జరుగలేదు. ఇక్కడి నుంచి పైసా పోయింది అక్కడ ఉన్నది. ఇందులో అవినీతి ఎక్కడ ఉందని ఏసీబీ అధికారులను అడిగితే సమాధానం లేదు. ఏందంటే.. ÷ల్ ఇటు పోయిందా.. ఇటుకేలి పోయిందా.. ుడిచేతిలో నుంచి ఇచ్చిన పైసలు.. ఎడమ చేతిలో నుంచి పైసలు ఇచ్చినవా.. అంటూ పనికి మాలిన ్రశ్నలు తప్పా.. చిట్టినాయుడు రాసిచ్చిన ప్రశ్నలు తప్పా ఏం లేదు విషయం. మొన్న చెప్పినా ఇవాళ ెప్పిన.. ఇది లొట్టపీసు కేసు. ఈయన లొట్టపీసు ముఖ్యమంత్రి. వీళ్లతోని ఏది కాదు. పరిపాలన ేతకాదు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ధైర్యం లేదు. దద్దమ్మ రాజకీయంతో తప్పించుకునే ్రయత్నం చేస్తున్నారు. మొన్న తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్ కమిషన్ ముందుకు ిలిచారు. అంతకు ముందు హరీశ్‌రావును కమిషన్ ముందుకు పిలిచారని గుర్తు చేశారు కేటీఆర్.

ిమ్మల్ని అందరినీ కోరేది ఒకటే.. ఇది డైలీ సీరియల్‌లా అయిపోయింది. ఒక రోజు పిలుచుడు. ెట్లాంటే ఒక రోజు పిలుచుడు.. తొమ్మిది గంటలు కూర్చుండబెట్టి.. చాయి తాగిపించి.. ఏం చేస్తాం ర్.. మాకు పై నుంచి ఆదేశాలు ఉన్నయ్.. ఏం చేయాలంటూ అడిగిందే అడుగుతున్నరు' అన్నారు. ినమందరం పార్టీగా దృష్టి సారించాల్సింది రెండు పనులపై. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ్రామంలో బరి గీసి, లైన్ గీసి.. ఒక్కో కాంగ్రెస్ నాయకుడిని ఫుట్‌బాల్ ఆడుడెట్లా? ఎట్లా కాంగ్రెస్ ార్టీని చిత్తుచిత్తుగా ఓడగొట్టాలనే దానిపై దృష్టి పెడుతాం. ఈ నెల 21న కాళేశ్వరం ప్రాజెక్టు ్రారంభించి ఆరు సంవత్సరాలు కాబోతున్నది. 2019 జూన్ 21న కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును ాతికి అంకితం చేసిన రోజు. ఆ రోజును సార్‌ని అడిగి పార్టీగా కాళేశ్వరం గొప్పదనం ప్రజలకు ెబుదాం అనే ఆలోచన చేయాల్సి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా కొంత కార్యక్రమాలు చేయాల్సి ఉంది. మనకు నోటీసులు వచ్చుడు పోవుడు రోటీన్. పాత చింతకాయపచ్చడి. దీని గురించి పట్టించుకోవాల్సిన అవసరం.. ఆందోళన పడాల్సిన అవసరం లేదు. పెడితే 15 రోజులు జైలులో పెడుతడు. చేసేది ఏమీ లేదు. లొట్టపీస్ ముచ్చట. రేవంత్‌రెడ్డి భయపడేటోడు ఎవడూ లేడు రేవంత్‌రెడ్డి గుర్తుపెట్టుకో.. నీలాగా లుచ్చా పనులు చేసి.. రూ.50లక్షల బ్యాగులతో దొరికిన దొంగలు ఎవరూ మా పార్టీలో ఎవరూ లేరు. నీలాగా లుచ్చా పనులు చేసి.. అడ్డదారిలో పదవులు కొనుక్కొని ముఖ్యమంత్రి, పీసీసీ ప్రెసిడెంట్ అయ్యే లుచ్చా పనులు చేసినోడు ఎవడూ లేడు' అంటూ



తీవ్రంగా స్పందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యి ఉండి.. జై తెలంగాణ అనకపోతే నిన్ను ఏం పేరుతో పిలవాలి. ముఖ్యమంత్రిగా

ఉండి.. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రతిరోజూ కించపరిస్తే నిన్న ఏమని పిలవాలే. తెలంగాణ రాష్ట్రాన్ని దివాళా తీసిన రాష్ట్రం అన్నవారిని ఏం అనాలి. తెలంగాణ సీఎంగా ఉండి.. ఢిల్లీకి పోతే అపాయింట్‌మెంట్ ఇస్తలేరు.. దొంగను చూసినట్లు చూస్తున్నరని అంటే ఏమని అనాలని అన్నారు. ఆయనకు ఒకటే షోకు. నేను నెల రోజులు జైలులో ఉన్న లుచ్చా పని చేసి.. వీళ్లను కూడా కొన్నిరోజులు జైలుపెట్టాలి అన్నదే ఆయనకున్న షోకు, పైశాచిక ఆనందం ఒక్కటే. శాడిస్టులు కొందరు ఉన్నట్లు.. నాకు దక్కనిది ఎవరికీ దక్కద్దు అన్నట్టు.. నాకు జరిగింది నీకు జరగాలి అన్నట్లుగా జైలులో పెట్టాలన్నదే షోకు. అందుకే ఇవాళ అధికారులకు నేను చెప్పిన.. మీకు పై నుంచి ఆదేశాలు రావొచ్చు ఇప్పటికే.. వస్తే పెడితే జైలులో పెట్టుకొమ్మని చెప్పాను. పదిహేను రోజులు రెస్ట్ తీసుకొని వస్తానని చెప్పాను. ఇప్పుడు మళ్లీ చెబుతున్నా.. తప్పు చేయలేదు.. తలదించుకునే పని ఎంతమాత్రం చేయలేదు. తెలంగాణ ప్రతిష్టను పెంచే పని చేశాం. తెలంగాణ ప్రతిష్టను ఆకాశం స్థాయికి తీసుకెళ్లాం తప్పా తప్పు చేయలేదు. అది కాళేశ్వరం ప్రాజెక్టు కావొచ్చు.. ఫార్ములా ఈ కావొచ్చు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం. చేయని తప్పుకు ఇవాళ కేసీఆర్, హరీశ్‌రావును పిలిచి ఇబ్బందిపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. మన కార్యకర్తల, నేతల ఆత్మస్థయిర్యం దెబ్బతీసే ప్రయత్నం కమిషన్ ముందు చేస్తున్నారు. ఇక్కడ ఏసీబీ అని పెట్టి.. ఎలాంటి అవినీతి జరగని కేసులో.. అవినీతి నిరోధకశాఖను ఇన్వాల్వ్ చేశారు. మా ఆర్ఎస్ ప్రవీణ్ అన్న చెప్పిండు.. నా చరిత్రలో ఇంత తుఫేల్ కేసు ఎప్పుడూ చూడలేదు.. 26 సంవత్సరాలు ఐపీఎస్ అధికారిగా పని చేసినా.. ఇలాంటి కేసు చూడలేదన్నారు' అన్నారని కేటీఆర్ తెలిపారు.

## హైదరాబాద్‌కు వస్తున్న విమానానికి బాంబు బెదిరింపు

హైదరాబాద్, జూన్16 (ఆర్ఎన్): జర్మనీ నుంచి హైదరాబాద్ వస్తున్న లుఫ్తాన్సా ఎయిర్‌లైన్ విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. లుఫ్తాన్సా ఎల్‌హెచ్ 752 విమానానికి ఈ బెదిరింపు కా రావడంతో శంషాబాద్ విమానాశ్రయంలో పైలట్ ల్యాండ్ చేయలేదు. విమానం తిరిగి జర్మ నీ ప్రయాణమైంది. కాగా శంషాబాద్ ఎయిర్ పోర్టుకు రావాల్సిన విమానం తిరిగి ఫ్రాంక్‌ఫ విమానాశ్రయానికి వెళ్లింది. దీంతో జర్మనీ పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ సాగిస్తున్నారు. జర్మ నుంచి బయలుదేరిన విమానం దాదాపు 8, 9 గంటల తర్వాత శంషాబాద్ ఎయిర్ పోర్టుక చేరుకోవాల్సి ఉంది. విమానంలో ఎక్కువ మంది హైదరాబాద్‌కు చెందిన ప్రయాణీకులు ఉన్నారు అలాగే ముంబైకు చెందిన వారు కూడా ఉన్నారు. అయితే బాంబు బెదిరింపు కారణంతో లుఫ్తాన ఎయిర్‌లైన్స్ విమానానం తిరిగి ఫ్రాంక్‌ఫర్ట్‌కు వెళ్లింది. అక్కడ ఎయిర్ పోర్టు అధికారులు పరిశీలించి తర్వాత బాంబు లేదని తేల్చారు. అదొక ఫేక్ కాల్‌గా గుర్తించారు. అయినా మరో 2, 3 గంటల విమానాన్ని పూర్తిగా తనిఖీలు చేసిన తర్వాత బయలుదేరే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత విమానాశ్రయంలోనే ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. జర్మనీ నుంచి బయలుదేరిన సుమారు రెండ గంటల ప్రయాణం అనంతరం విమానానికి బాంబు బెదిరింపు కాల్ రావడంతో పైలట్ తిరిగి ఫ్లైట్‌న ఫ్రాంక్‌ఫర్ట్‌కు మళ్లించారు. అనంతరం అధికారులు విమానాన్ని ఆధీనంలోకి తీసుకొని భద్రత చర్యల చేపట్టారు. ఎల్‌హెచ్ 752 విమానం జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ ఎయిర్‌పోర్టు నుంచి అక్కడి కాలమాన ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 2.14 గంటలకు బయలుదేరింది. షెడ్యూల్ ప్రకార హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆదివారం అర్ధరాత్రి దాటా చేరుకోవాల్సి ఉంది. అయితే బాంబు బెదిరింపు కారణంగా విమానాన్ని వెనక్కి మళ్లించారు హైదరాబాద్‌లో విమానం ల్యాండింగ్‌కు అనుమతి రాకపోవడంతోనే ఫ్లైట్‌ను వెనక్కి మళ్లించినట్ల సమాచారం. ప్రస్తుతం ప్రయాణికులకు విమానాశ్రయంలోనే వసతి కల్పించినట్లు తెలియవచ్చింది.

## దేశంలో 15 ఏళ్ల తర్వాత జన గణనకు నోటిఫికేషన్ విడుదల చేసిన హోంశాఖ

న్యూఢిల్లీ,జూన్16: దేశంలో 15 ఏళ్ల తర్వాత చేపట్టబోయే జన గణనకు సంబంధించిన కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సోమవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో జనాభా లెక్కింప ప్రక్రియ సోమవారం నుంచి అధికారికంగా ప్రారంభమైనట్లయ్యింది. సాధారణంగా పదేళ్లకోసా జనాభా లెక్కలు నిర్వహిస్తారు. చివరిసారి 2011లో దీన్ని చేపట్టారు. 2021 జనాభా లెక్కలక సంబంధించి 2020లోనే ఈ ప్రక్రియ చేపట్టాల్సింది. కానీ.. కొవిడ్ కారణంగా వాయిదా పడింది. ఈ క్రమంలోనే జనగణనతో పాటు కుల గణన చేపట్టాలని దేశవ్యాప్తంగా డిమాండ్ పెరగడం, కొని రాష్ట్రాల్లో స్థానిక ప్రభుత్వాలు పూర్తి చేయడంతో కుల గణనకూ కేంద్రం సిద్ధమైంది. ఇప్పటికే జనాభ లెక్కల వివరాల నమోదుకు సంబంధించి 30కి పైగా ప్రశ్నలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. మొత్తంగా రెండుదశల్లో జనాభాను లెక్కించనున్నారు. 2027 మార్చి 1వ తేదీ నాటికి జనగణన పూర్తి కానుంది మంచు ఎక్కువగా ఉండే 'కేంద్రపాలిత ప్రాంతాలు జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌తో సహా హిమాచల్‌ప్రదేశ్ ఉత్తరాఖండ్‌లో 2026 అక్టోబరు 1 అర్ధరాత్రి వరకు జన గణనను నమోదు చేయనున్నాం. ఇ కాకుండా దేశవ్యాప్తంగా మిగతా ప్రాంతాలన్నింటి లో 2027 మార్చి 1 నాటికి జనాభా లెక్కను పూ చేయనున్నాం' అని హోంమంత్రిత్వ శాఖ ఆ నోటిఫికేషన్‌లో వెల్లడించింది. ఇది మొత్తంగా 16వ స్వాతంత్ర్యానంతరం చేపట్టబోయే 8వ జన గణన. ఈసారి జన గణనతోపాటు కుల గణనను చేపడుతున్నారు. ఇందుకోసం మొత్తం 34 లక్షల మంది గణకులు, సూపర్‌వైజర్లు, 1.34 లక్షల మంది సిబ్బంది పని చేస్తారు. ఈసారి జనాభా లెక్కల సేకరణ అంతా ట్యాబ్‌ల ద్వారా పూర్తిగా డిజిట రూపంలోనే సాగుతుంది. ప్రభుత్వం వెల్లడించే పోర్టళ్లు, యాప్‌లలో ప్రజలు సొంతంగానే త వివరాలను నమోదుచేసే వెసులుబాటునూ కల్పిస్తున్నారు. డేటా భద్రత కోసం కఠినమైన చర్యల తీసుకుంటున్నట్లు కేంద్ర హోంశాఖ వెల్లడించింది. సమాచారణ సేకరణ, బదిలీ, స్టోరేజీని అత్యం కట్టుదిట్టంగా చేపడుతున్నట్లు తెలిపింది.

## పబ్‌లపై ఎస్‌వోటీ పోలీసుల దాడులు ఇద్దరికి గంజాయి పాజిటివ్

హైదరాబాద్, జూన్16 : తెలంగాణను డ్రగ్ రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా పోలీసుల మెరుపుదాడులు చేస్తున్నారు. తాజాగా కోకాపేట్‌లోని పబ్‌లో అకస్మాత్తుగా తనిఖీలు చేపట్టారు ఎస్వోటీ పోలీసులు. డ్రగ్స్, గంజాయి వాడుతున్నట్లు సమాచారంతో ఎస్ఓటీ, నార్సింగి పోలీసులు సంయుక్తంగా పబ్‌లలో దాడులు నిర్వహించారు. కోకాపేటలోని రాబిట్ హెూల్, మై క్యాప్స్, గండిపేటలోని టస పబ్‌లలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అనుమానితులకు డ్రగ్స్ డిటెక్షన్ పరీక్షల నిర్వహించారు. ఇందులో భాగంగా ఇద్దరికి గంజాయి పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. దీంత నార్సింగ్ పోలీసులు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇటీవల గచ్చిబౌలిలోని పల పబ్బులపై కూడా ఎస్ఓటీ పోలీసులు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఎస్ఎల్ఎన్ టెర్మిన మాల్‌లోని పబ్బుల్లో డ్రగ్స్ తనిఖీలు నిర్వహించారు. క్లబ్ రోగ్, ఫ్రాట్ హౌస్ పబ్‌లో దాడులు జరిపి ఎస్వోటీ పోలీసులు.. డ్రగ్స్ టెస్ట్‌లు నిర్వహించారు. ఈ క్రమంలో మొత్తం నలుగురికి గంజాయి పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. గంజాయి పాజిటివ్ వచ్చిన వారిలో ఫ్రాట్ హౌస్ పబ్ డీజే ప్లేయ శివ కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే మాదాపూర్, కొండాపూర్‌లో పలు పబ్‌లపై జరిపి దాడుల్లోనూ డ్రగ్స్ టెస్టులు నిర్వహించగా.. ఇద్దరికి గంజాయి పాజిటివ్ అని తేలింది. మాదాపూ అఖాన్ పబ్‌లో ఒకరికి, కొండాపూర్ ఏ19 పబ్‌లో మరొకరికి గంజాయ్ పాజిటివ్ అని తేలడంత పోలీసులు కేసు నమోదు చేశారు. ఇక.. తెలంగాణను డ్రగ్స్ భూతం పట్టిపీడిస్తోంది. డ్రగ్స్‌త పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు చేస్తున్నప్పటికీ యువ మాత్రం డ్రగ్స్ బారి నుంచి బయటకురాని పరిస్థితి. డ్రగ్స్ ఊబిలో చిక్కుకుని విలువైన జీవితాన్ని భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టేస్తోంది యువత. మరోవైపు విద్యార్థులు, యువతే లక్ష్యంగా డ్రగ్ మాఫియా ఈ దందాను నిర్వహిస్తోంది. సామాన్యుల నుంచి సెలబ్రెటీల వరకు కూడా డ్రగ్ తీసుకుంటూ పట్టుబడుతున్న సందర్భాలు ఎన్నో. సెలబ్రెటీలను కూడా వదలకుండా పోలీసుల పట్టుకుంటున్నారు. అంతేకాకుండా రెస్టారెంట్లు, పబ్‌లు, హెటల్స్‌లలో తరచూ దాడులు చేస్తూ డ్రగ్ మాఫియా ఆగడాలను అరికట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. అయినప్పటికీ ఎక్కడో చోట డ్రగ్స్ గంజాయి సరఫరా కొనసాగుతూనే ఉంది.

## బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు

లక్నో, జూన్16 : ఉత్తర ప్రదేశ్‌లోని బాణసంచా కర్మాగారంలో సోమవారం మధ్యాహ్నం భారీ పేలుడ సంభవించింది. ఈ ఘటనలో ఐదుగురు మహిళలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో తొమ్మిది మంది మహిళలు తీవ్ర గాయాలపాలయ్యారు. వీరందిరినీ హుటాహుటీన దగ్గర్లోని ఆస్పత్రులకు తరలించారు అటార్సి గ్రామంలోని టపాసుల తయారీ కేంద్రంలో ఈ పేలుడు సంభవించింది. విషయం తెలిసి వెంటనే ఘటనా స్థలానికి అత్యవసర సేవలైన అగ్నిమాపక, అంబులెన్స్, పోలీసులు భారీగ చేరుకున్నారు. చనిపోయినవారి మృతదేహాలను పోస్ట్‌మార్టం కోసం తరలించారు. ఈ ఘటన స్థ రాజబ్‌పూర్ పోలీస్ స్టేషన్ అధికారి మాట్లాడుతూ, 'ఈ రోజు మధ్యాహ్నం 12 గంటలకు అటార్సిలో లైసెన్స్ పొందిన బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు సంభవించింది. ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే, పోలీసులు, అంబులెన్స్, అగ్నిమాపక దళం వెంటనే ఘటనా స్థలాని చేరుకున్నాయి. ఈ ప్రమాదంలో ఐదుగురు మహిళా కార్మికులు మరణించారు. తొమ్మిదిమంది గాయపడ్డారు. వీరిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించాం. మృతదేహాలకు పోస్ట్‌మార్టం జరుగుతోంది పేలుడు వెనుక గల కారణాన్ని దర్యాప్తు చేస్తున్నాం.' అని ఆయన వెల్లడించారు.



# పేదల సొంతింటి కళ నెరవేరుస్తున్నాం..

**అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు..**
**నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేశాం..**
**అదనంగా 1000 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం.**
**అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం..**
**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి రూరల్ జూన్ 16 అక్షరం న్యూస్**

పెద్దపల్లి మండలం నిట్టూర్, తుర్కలమద్దికుంట గ్రామాల్లో సోమవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు మరియు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి ఇండ్లకు ముగ్గు పోసి ఇంటి నిర్మాణాల పనులను ప్రారంభించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు..అనంతరం తుర్కమద్దికుంట గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా పిల్లలకు దుస్తువులు అందజేసి పిల్లలకు అక్షరాభ్యాసం చేపించిన ఎమ్మెల్యే విజయరమణ రావు గారు..ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారు మాట్లాడుతూ..పార్టీలు మరియు రాజకీయాలకతీతంగా పేదల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయరమణ రావు గారు అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నిరు పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. కక్ష సాధింపు చర్యలకు తమ ప్రభుత్వం దూరంగా ఉంటుందని గత ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారుల పేర్లు మార్చకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను రూ 6 కోట్లకు పైగా ఖర్చు పెట్టి వసతులు కల్పించి అందించామని అన్నారు.

రైతన్నలకు 21 వేలకోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం రూ. 500 బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద రూ. 12000 ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిధి రూ.10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.

గతంలో ఎన్నికల ముందు హడావుడిగా పూర్తికాని ఇండ్లకు, కరెంట్ స్ట్రీట్ లైట్ రోడ్లు, త్రాగు నీరు, డ్రైనేజీ వ్యవస్థ వంటి మౌళిక సదుపాయాలు లేకుండానే లబ్ధిదారులను ఎంపిక చేశారని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులు కల్పించి 466 ఇండ్లు పంపిణీ చేశామని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామని హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లాకు రూ. 38 కోట్లు సన్న వడ్లకు బోనస్ ఇస్తే, కేవలం పెద్దపల్లి నియోజకవర్గ రైతులకు రూ. 31 కోట్లు బోనస్ చెల్లించామని పేర్కొన్నారు. సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేరుస్తున్నామని అన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా గ్రామస్థులు మరియు పాఠశాల యాజమాన్యం తదితరులు ఎమ్మెల్యే గారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాల నరేష్ మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మరియు మాజీ జడ్పీటీసీ మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదాతలుగా మారాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**రక్త దాతలకు జ్ఞాపికలు అందించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్-16 అక్షరం న్యూస్**

ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదాతలుగా మారాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో ప్రపంచ రక్త దాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని అత్యధిక సార్లు రక్తదానం చేసిన రక్త దాతలకు రెడ్ క్రాస్ సోసైటీ ఆద్వర్యంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ఆపదలో ఉన్నవారికి అత్యవసర చికిత్స నిమిత్తం అర్హత గల ప్రతీ ఒక్కరు రక్త దానం చేయాలని అన్నారు . సమయానికి రక్తం అందక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని, అలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ప్రతీ ఒక్కరు విధిగా మూడు నెలలకొకసారి రక్త దానం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రపంచంలో ప్రాణాలకు మించిన విలువైన వస్తువు మరొకటి లేదని, అలాంటి ప్రాణాలను కాపాడి పునర్జన్మను ప్రసాదించే అవకాశాన్ని ప్రతి ఒక్కరూ అంది పుచ్చుకోవాలని అభిప్రాయ పడ్డారు.అనంతరం రక్త దాతలను అభినందించారు. జ్ఞాపికలు అందుకున్న వారిలో సముద్రాల రాజ్ కుమార్, బెజ్జంకి నరేష్, నాగుల మల్లేషం, కొడపత్రి శివ, పెర్క శ్రీధర్ రావు, తాడిశెట్టి శ్రీకాంత్, ఈదునూరి శంకర్ , శ్రావన్ గౌడ్, వెన్నం రవీందర్, కొండేటి రాజయ్య, కొయ్యడ శ్రీనివాస్, కడమంచి శివ, సాయి కిశోర్ గౌడ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కావేటి రాజగోపాల్, స్టేట్ ఎంసి మెంబర్ ఎరబాటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి సాదుల వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ మెంబర్ పాంపటి శ్రీకాంత్, కంకటి శ్రీనివాస్, మీసాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ కళాశాలను మంథనికు తరలించకండి

**ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ కలెక్టర్ కు వినతి....**

**పెద్దపల్లి టౌన్ జూన్ 16 అక్షరం న్యూస్**

మంథనిలో ఏర్పాటుచేసిన గురుకుల ఇంటర్మీడియట్ కళాశాలను పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పుడు ఆ కళాశాలను తిరిగి మంథని కి తరలించడంతో ఇక్కడ చదివే విద్యార్థినులకు అసౌకర్యం కలుగుతుందని, ఆ కళాశాలను పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని కొనసాగించాలని పెద్దపల్లి ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ సోమవారం రోజున ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో బాలుర, బాలికల కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని, మంథనిలో ఏర్పాటుచేసిన బాలికల జూనియర్ కళాశాలను అక్కడ సరైన సదుపాయాలు లేకపోవడంతో పెద్దపెల్లి జిల్లాలోని రాఘవపూర్ గ్రామంలో ఏర్పాటు చేశారని, పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో కూడా ఒక కళాశాల ఏర్పాటు చేశారని కానీ పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని గురుకుల కళాశాలలో సిఇసి, ఎం ఈ సి, సబ్జెక్టులు పెట్టారని, మంథని కళాశాలలో బైపిసి, ఎంపీసీ సబ్జెక్టులు పెట్టారని పెద్దపెల్లి జిల్లా కేంద్రంతో పాటు చుట్టుపక్కల ఉన్న పలు మండలాల్లో ఉన్న నిరుపేద ముస్లిం అమ్మాయిలు ఎక్కువగా బైపిసి, ఎంపీసీ సీట్లలో భర్తీ అయ్యారని, ఆ కళాశాలను మంథని కి తరలిస్తే ఎక్కువ శాతం అమ్మాయిలు మంథని కి వెళ్లే పరిస్థితి లేదని, ప్రభుత్వ అధికారులు, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే విజయ రమణారావు ఈ విషయమై చొరవ తీసుకొని మంథని కళాశాలను పెద్దపెల్లి జిల్లా కేంద్రం లోనే కొనసాగిచ్చేటట్టు ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. కళాశాలను మంథనికు తరలిస్తే ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎ మోహిద్, అబ్దుల్ హై జావిద్, ఏ ఆర్ షాకీర్, మహమ్మద్ రహీం, మొహమ్మద్ జహెద్, తబ్రేజ్ ఖాన్ ,మహమ్మద్ షహబాజ్, సయ్యద్ యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.



**మైనార్టీ కళాశాల తరలిస్తే ఆందోళన తప్పదు...**
**టిడిపి జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి...**

రాఘవపూర్ లో ఏర్పాటు చేసిన మైనార్టీ కళాశాలను మంథని కి తరలిస్తే ఆందోళన కార్యక్రమాలు తప్పవని టిడిపి జిల్లా అధ్యక్షుడు అక్కపాక తిరుపతి తెలిపారు. స్థానిక ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల పట్ల చిన్నచూపు చూస్తూ వారిని ఇబ్బందులకు గురిచేస్తుందని మైనార్టీల పట్ల కాంగ్రెస్ వైఖరిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, మైనార్టీ కళాశాలను మంతనికి తరలిస్తే బడుగు బలహీన వర్గాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమంలో నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఆరోగ్యంగా ఉన్న ప్రతీ ఒక్కరు రక్తదాతలుగా మారాలి

**రక్తదాతలకు జ్ఞాపికలు అందించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి టౌన్ జూన్ 16 అక్షరం న్యూస్**

ఆపదలో ఉన్నవారికి అత్యవసర చికిత్స నిమిత్తం అర్హత గల ప్రతీ ఒక్కరు రక్తందానం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పిలుపునిచ్చారు ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని అత్యధికసార్లు రక్తదానం చేసిన రక్తదాతలకు ఇండియన్ రెడి క్రాస్ సొసైటీ ఆద్వర్యంలో సోమవార జిల్లా కలెక్టరు కార్యాలయంలో జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ, సమయానికి రక్తం అందక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని, అలాంటి సంఘటనలు జరగకుండా ఉండాలంటే ప్రతీ ఒక్కరు విధిగా మూడు నెలలకొకసారి రక్తదానం చేయవలసిన అవసరం ఉందని సూచించారు. ప్రపంచంలో ప్రాణాలకు మించిన విలువైన వస్తువు మరొకటిలేదని అలాంటి ప్రాణాలను కాపాడి పునర్జన్మను ప్రసాదించే అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని అభిప్రాయపడ్డారు. అనంతరం రక్తదాతలను అభినందించారు. జ్ఞాపికలు అందుకున్న వారిలో సముద్రాల రాజ్ కుమార్, బెజ్జంకి నరేష్, నాగుల మల్లేషం, కొడపత్రి శివ, పెర్క శ్రీధర్ రావు, తాడిశెట్టి శ్రీకాంత్, ఈదునూరి శంకర్ , శ్రావన్ గౌడ్, వెన్నం రవీందర్, కొండేటి రాజయ్య, కొయ్యడ శ్రీనివాస్, కడమంచి శివ, సాయి కిశోర్ గౌడ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కావేటి రాజగోపాల్, స్టేట్ ఎంసి మెంబర్ ఎరబాటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి సాదుల వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ మెంబర్ పాంపటి శ్రీకాంత్, కంకటి శ్రీనివాస్, మీసాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



## పక్షవాతం తో బాధపడుతున్న సింగరేణి సూపర్ బజారు గుమాస్తా కొంరయ్య కుటుంబానికి చేయూత.

**నిత్యావసర వస్తువులు, నగదు అందజేసిన సింగరేణి సూపర్ బజారు సిబ్బంది.**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గోదావరిఖని సింగరేణి సూపర్ బజార్లో పనిచేస్తున్నటువంటి తోటి గుమాస్తా మరియు ప్రజా కళాకారుడు సంబోదు కొమురయ్య గత రెండు నెలల నుంచి పక్షవాతం తో బాధపడుతున్న నేపథ్యంలో సోమవారం సింగరేణి సూపర్ బజారు సిబ్బంది కలిసి జనగామ లోని కొంరయ్య ఇంటికి వెళ్ళి నిత్యావసర సామాన్లు మరియు తోటి సిబ్బంది దగ్గర వసూలు చేసిన డబ్బులను కొంరయ్య కుటుంబానికి అందజేయడం జరిగిందని సింగరేణి సూపర్ బజారు ఇంచార్జీ వెంకట్ రెడ్డి తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో తోటి సిబ్బంది వెంకన్న, రాజయ్య, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం పంపిణీ...
## యూత్ అధ్యక్షులు శివరామకృష్ణ



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, జూన్ 16 అక్షరం న్యూస్:**

మండల కేంద్రానికి చెందిన ఆవునూరి రమేష్ ఇటీవల అనారోగ్య సమస్యతో మరణించిన విషయం తెలిసిందే ఈ విషయం తెలుసుకున్న కాల్వ శ్రీరాంపూర్ మండల కాంగ్రెస్ పార్టీ యువజన సంఘం మండల అధ్యక్షులు సొన్నాయిటెంకం శివరామకృష్ణ సోమవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం 50 కిలోల బియ్యాన్ని పంపిణీ చేశారు ఇందులో తాండ్ర సురేష్, ఇనుగల రాజయ్య, పాల రాజేశం, ఇనుగల రాములు, తాండ్ర కృష్ణ, తాండ్ర రాకేష్, ఇనుగల లోకేష్, సొన్నాయి టెంకం ప్రేమ్ సాగర్, మెట్టు లక్ష్మణ్, దారంగుల రాజకుమార్, తాండ్ర ఆదినారాయణ ఉన్నారు

## పరామర్శించిన బిజెపి నాయకులు



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపెల్లి జిల్లా, జూన్ 16 అక్షరం న్యూస్:**

మండల కేంద్రానికి చెందిన బిజెపి నాయకులు పిల్లలమర్రి రాములు గత కొన్ని రోజులుగా మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడడంతో అనారోగ్యంతో బాధపడుతున్నారు సోమవారం మండలంలోని బిజెపి నాయకులు రాముల్ని పరమాశించారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చిలువేరు సంపత్ కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఉప్పుల కుమార్, నాయకులు కారుపాకుల శంకర్, పూరెల్ల దిలీప్,దాసరి కృష్ణ, సముద్రాల శీను, గరిగంటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**డిసెంబర్ నాటికి 5 తహసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి**
**పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, ప్రతినిధి జూన్-16 అక్షరం న్యూస్**

పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.సోమవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల ,హస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో చేపట్టిన 5 తహసిల్దార్ భవన నిర్మాణ పనులను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని, ఆ దిశగా పనులు జరిగేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు, సిపిఓ రవీందర్, ఏవో శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నది పరిసరాలు శుభ్రం చేసిన మున్సిపల్ సిబ్బంది



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా సోమవారం రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో పుష్కర ఘాట్ గోదావరి నది తీరాన ప్లాస్టిక్ బాటిళ్లు, క్యారీ బ్యాగులు, ఇతర చెత్త ఏరి శుద్ధి చేశారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి, వార్డు అధికారులు, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్ మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ లు, ఆర్ పి లు ,సానిటరీ జవాన్లు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# అధికార పార్టీ నేతలకు అనుకూలంగా వ్యవరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారిని బదిలీ చేయాలి

**పారదర్శకంగా, శాస్త్రీయంగా డివిజన్ల పునర్ విభజన చేయకుండా**

**రిజెర్వేషన్లకు భంగం కలిగిస్తే హై కోర్టు ను ఆశ్రయిస్తాం**

**పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ హర్ష ని కోరిన మద్దెల దినేష్**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం నగర పాలక సంస్థలో డివిజన్ల పెంపుదలలో భాగంగా డివిజన్ల పునర్ విభజన సందర్బంగా కార్పొరేషన్ అధికారులు పారదర్శకంగ లేకుండా ఆశాస్త్రీయంగా పునర్ విభజన చేయడం పట్ల కొన్ని డివిజన్ల ఇండ్లు, ముఖ్యంగా దళిత సామజిక వర్గ ఓటర్ల గల్లంతు అయినాయని దీనికి కారణం అయిన టౌన్ ప్లానింగ్ అధికారికి అధికార పార్టీ నేతల కనుసన్నలో నడుస్తూ వారికి అనుకూలంగా చేస్తున్నారని అనేక ఆరోపణలు ఉన్నాయని కావున వారిపై సమగ్ర విచారణ చేసి ఈ ప్రాంతం నుండి ఆట్టి అధికారిని బదిలీ చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష ని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ కోరారు.

అనంతరం అయిన మాట్లాడుతూ రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంకు సోమవారం విచ్చేసిన సందర్బంగా జిల్లా కలెక్టర్ కోయ హర్ష గారిని కలసి డివిజన్ల పునర్ విభజన 50 డివిజన్లు ఉండగా వాటిని 60 డివిజన్లు పెంపుదల కొరకు 04-06-2025 నాడు డ్రాఫ్ట్ నోటిఫికేషన్ అధికారికంగా విడుదల చేయడం జరిగిందని,

ఇందులో భాగంగా డివిజన్ ల పునరవిభజన పూర్తిగా ఆశాస్త్రీయంగా ఉందని అసలు కేవలం ఇంటీ పన్నులు వసూలు చేసే సిబ్బంది మరియు రేవన్యూ ఆఫీసర్లు కలసి కేవలం మున్సిపల్ కార్యాలయంలోనే కూర్చొని 24గంటల వ్యవధిలో ఏ విధంగా చేస్తారని, కనీసం డివిజన్ల పర్యవేక్షించకుండా, ఎలాంటి ప్రజా అభిప్రాయసేకరణ చేయకుండా కొంత మంది అధికార పార్టీ నేతలకు అనుకూలంగా అధికారుల తీరు ఉందని అగ్రహం వ్యక్తం చేసారు. అల్ పార్టీ మీటింగ్ లేదు, డివిజన్ ల లో సర్వే లేదు కేవలం అధికార పార్టీ నేతలకు కొంతమందికి అనుకూలంగా చేయడమే అధికారుల ధ్యేయం అన్నారు.

ముఖ్యంగా 33వ డివిజన్ అత్యధికంగా ఎస్సి ఓటర్లు ఉండగా ఇట్టి డివిజన్ను రెండు ముక్కలు, ముక్కలుగా చీల్చి ఇందులో రెండు డివిజన్లగా చేసారని కేవలం ఎస్సిగా కాకుండా చేయడమే దీనికి కారణమని కక్ష్యాపూరితంగా ఎస్సిల పట్ల వివక్ష్యతోనే డివిజన్లో ఎస్సి ఓట్లర్లు మరియు ఇండ్లను గల్లంతు చేసారని ఆవేదన వ్యక్తం చేసారు.

పాత 33వ డివిజన్ కొత్తగా ఇప్పుడు పునర్ విభజన లో 41గా మార్చారని, దీనిలో14-2-1 14-2-67 నుండి మాత్రమే డ్రాఫ్ట్ నోటిఫికేషన్ ఉందని 14-2-68 నుండి 14-2-667 వరకు గల్లంతు అయినవని వాటిని వెంటనే చేర్చాలని, మరియు పాత డివిజన్ ఏ విధంగా ఉందొ అదే విధంగా చేయాలని డివిజన్ల పునర్ విభజన పేరుతో దళిత సామజిక వర్గానికి చెందిన ఇండ్లను, ఓటర్లను తొలగించకుండా గతంలో ఏ విధంగా ఉండేనో ఆలానే చేయాలి అధికారుల తప్పిదాల వాళ్ళ రిజర్వేషన్ మారె ప్రమాదాలు ఉన్నాయిని పేర్కొన్నారు.

స్థానిక కార్పొరేషన్ అధికారులు అధికార పార్టీ కానుసైగలో పనిచేస్తూ వారికి రిజెర్వేషన్లు అనుకూలంగా వచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నారని అరోపణలు ఉన్నాయని కవునా అధికార పార్టీ నేతల ఇంట్లో, హెూటల్ లలో ఓ టౌన్ ప్లానింగ్ అధికారి కూర్చొని విభజన చేస్తున్నారనే పాత్రికలలో రావడం జరిగిందని, కావున అధికార పార్టీ నేతలకు సహకరిస్తున్న అధికార్లను బదిలీ చేయాలని కోరుతున్నామని, ముఖ్యంగా టౌన్ ప్లానింగ్ అధికారిని వెంటనే బదిలీ చేయాలని డిమాండ్ చేసారు.

డివిజన్లో పునర్విభజన ఏక పక్షంగా జరుగుతున్న తరుణంలో మీరు వీటిని పరిశీలించి అందరికీ ఒకేలా న్యాయం జరిగేలా చూడాలని

రిజర్వేషన్లకు భంగం కలగకుండా దళితల పట్ల అధికారులు వివక్ష చూపకుండా సామాజిక న్యాయం జరిగేలా చూడాలని లేని యడల అధికారులు తీరు మారకుంటే వారి ఇష్టానుసారంగా పునర్విభజన చేసి రిజర్వేషన్లకు భంగం కలిగిస్తే గౌరవ హై కోర్టు ను ఆశ్రయిస్తామని దినేష్ తెలిపారు.

## విద్యార్థులకు దాతల చేయూత



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా జూలై 16 అక్షరం న్యూస్:**

మండలంలోని అంకంపల్లి ఎంపీ యుపిఎస్ పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు దాతల సహాయంతో 40000 రూపాయల విలువగల స్టడీ మెటీరియల్లు వారికి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్, పెగడపల్లి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కోటేశ్వర్, పి ఆర్ టి యు ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు కృష్ణమూర్తి, అంకంపల్లి ప్రధానోపాధ్యాయులు కర్నే రాజు, మాజీ సర్పంచ్ ఆకుల చిరంజీవి, విత్తన ఆర్గనైజర్ మెర్గవేన రాజు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయ కాలనీలో సామూహిక అక్షరాభ్యాసం





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రామగుండం ప్రాజెక్ట్ పరిదిలో రాంమందిర్ సెక్టార్ పరిదిలోని మార్కండేయ కాలనీ లో సోమవారం పెద్ద ఎత్తున సామూహిక అక్షరాభ్యాసం అన్నప్రాసన. శ్రీమంతాలు నిర్వహించారు. ఇందులో భాగంగా సిపిడిఓ అలేఖ్యపటల్ , సూపర్ వెజర్ జమున, రాంమందిర్ సెక్టార్ అంగన్వాడి టీచర్స్, ఆయాలు పాల్గొస్తారు. ప్రీసూల్ పిల్లల తల్లులు బాలింతలు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మార్కండేయ కాలనీలో పలువురిని విశేషంగా ఆకర్షించింది.

# మాతంగి కాలనీలో అంగన్వాడీ కేంద్రంలో బడి బాట, అక్షరాభ్యాసం





**-అంగన్వాడీ బడి బాట పిల్లల భవితకు పూల బాట**

**అంగన్వాడీ టీచర్ స్వప్న, పద్మ, సుజాత.**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

: ఐ సి డి ఎస్, రామగుండం ప్రాజెక్ట్ సి డి పి ఓ గారి ఆదేశాల మేరకు రామగుండం నగర పాలక సంస్థ 39వ డివిజన్ మాతంగి కాలని లో అంగన్వాడీ బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా అక్షరభ్యాసం చేపించి అనంతరం ర్యాలీ నిర్వహించి సెంటర్లకు అందుతున్న సేవలపై తల్లులకు వివరించారు. ఈ మేరకు అంగన్వాడీ టీచర్లు స్వప్న పద్మ, సుజాత మాట్లాడుతూ..... చిన్నారుల సమగ్ర అభివృద్ధి అంగన్వాడీ కేంద్రాల్లోనే సాధ్యం అని తెలిపారు. రెండున్నర నుండి ఐదు సంవత్సరాలలోపు వయస్సు గల పిల్లలను చేర్పించండి అని సూచించారు. పిల్లలకు ఆటపాటలతో పాటు సృజనాత్మక పెంపొందించే విధంగా విద్యాబోధన ఉంటుందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడీలో పూర్వ ప్రాథమిక విద్య అందుబాటులో ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు స్వప్న , పద్మ, సుజాత ఆర్ పి లు లలిత, స్వప్న, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## రక్తదాన దాత టీచర్ శ్రీధర్ రావు కు కలెక్టర్ శ్రీ హర్ష సన్మానం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

బ్లడ్ డోనర్స్ డే పురస్కరించుకొని సోమవారం రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపెల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు అయినా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ జిల్లాలో అత్యధికంగా రక్తదానం చేసినటువంటి వారిని సన్మానించారు. జిల్లా పరిషత్ ఎన్టిపిసి పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గణితం బోధిస్తున్న పెరకారి శ్రీధర్ రావును కలెక్టర్ కోయ శ్రీహర్ష సన్మానించారు. శాలువాతో సత్కరించి అభినందించారు. శ్రీధర్ రావు ప్రతి సంవత్సరం తన కుమారుడి జన్మదినమైన జూన్ 28 నాడు గత 20 సంవత్సరాలుగా రక్తదానం చేస్తున్నందుకు గాను రెడ్ క్రాస్ సొసైటీ వారు ఈ సన్మాన కార్యక్రమానికి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కావేటి రాజగోపాల్ ప్రధాన కార్యదర్శిగా సాదుల వెంకటేశ్వర్లు రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ అయిన ఎర్రబాటి వెంకటేశ్వరరావు మరియు ఇతర బ్లడ్ డోనర్స్ 13 మంది పాల్గొన్నారు.

# ఎలకలపల్లి గేటును సందర్శించిన ట్రాన్స్కో ఏడిఈ వెంకటేశ్వర్లు





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఏడి వెంకటేశ్వర్లు 14వ డివిజన్ ప్రాంతంలోని కొత్తగా కలిసిన మున్సిపల్ కార్పొరేషన్ లో జిపి గేట్ ఎలకలపల్లి గేట్ లక్ష్మి పురం ను సోమవారం సందర్శించారు. అందులో కట్టెల కి విద్యుత్తు కేబులు స్ట్రీట్ లైట్ అమర్చడాన్ని చూసి స్పందించి వెంటనే ఈ ప్రాంతానికి కరెంటు పోల్స్ ఏర్పాటు చేయాలని చెప్పడంతో పాటు న్యూ పోరెడ్డిపల్లి పోచమ్మ గుడికి కరెంటు పోల్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మిడిల్ పోల్స్ కేబుల్స్ మార్చడంపై, నిత్యం కరెంటు పోతున్న సమస్యపై పలు సమస్యలపై మాజీ కార్పొరేటర్ జిల్లా అధికార ప్రతినిధి కందుల సతీష్ సమస్య తీవ్రతను ట్రాన్స్కో ఏడి కి వివరించారు. ఆయన సానుకూలంగా స్పందించి వారి సిబ్బంది కి ఏఈ సంపత్ యాదవ్ పాటు ఫోర్ మెన్ నగేష్ లైన్మెన్ నరసింహ అసిస్టెంట్ లైన్మెన్ వెంకటేష్ సలీం అధికారులకి సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజ్ కుమార్ డివిజన్ అధ్యక్షులు బి శ్రీనివాస్ ఆడెపు రాజేశం కన్నూరి శంకర్ సిల్లారపు శ్రీకాంత్ బాలసాని చంద్రమౌళి గౌడ్, చెలగాని రవీందర్ బొట్ల స్వామి శ్యాంసుందర్ సాయిని లక్ష్మయ్య బబ్లు మరియు డివిజన్ ప్రజలు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ రామగుండం మగువ శ్రీకారం కొత్త కార్యవర్గం పదవీ బాధ్యతల స్వీకరణ

**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

స్థానిక లయన్స్ భవనం లో సోమవారం లయన్స్ క్లబ్ రామగుండం మగువ శ్రీకారం ఇన్స్టాలేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ 3వ ఇన్‌స్టాలేషన్ డేఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇన్‌స్టాలేషన్ ఆఫీసర్ లయన్. ఎం. ప్రమోద్ కుమార్ రెడ్డి వ్యవహరించారు. కొత్త సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు.జోన్ చైర్‌పర్సన్ (డి) చైర్ పర్సన్: లయన్ సోమారపు లావణ్య గవర్నర్ చేతుల మీదుగా లయన్స్ క్లబ్ రామగుండం మగువ శ్రీకారం 2025-26 అధ్యక్షురాలిగా లయన్ పోగుల వకుళ కార్యదర్శిగా లయన్ ఆడెపు ఉష కోశాధికారిగా లయన్ సిహెచ్. మంజుల ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో లయన్. గాలిపెల్లి వెంకట్ జిల్లా క్యాబినెట్ కోశాధికారి లయన్. కె. రాజేందర్ రీజియన్ చైర్‌పర్సన్ లయన్.జి. సునీత ఎం జె ఎఫ్ లయన్ కె. మంజుల లయన్ ఇ. మంజుల లయన్ వరలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ గవర్నర్ ప్రమోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పదవీ బాధ్యతలు చేపట్టిన కొత్త కార్యవర్గం ఉత్సాహంగా పనిచేయాలని సూచించారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఇచ్చే కార్యక్రమాలను కొనసాగించాలని సభ్యత్వం పెంచాలని సూచించారు. అవసరమైన చోట అవసరమైన వ్యక్తులను గుర్తించి వారికి పలు సేవా కార్యక్రమాలు చేయాలని అన్నారు.



# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు**

**పెద్దపల్లి, ప్రతినిధి జూన్ 16: అక్షరం న్యూస్**

ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. సుల్తానాబాద్ మండలం కొదురుపాక గ్రామానికి చెందిన సెట్టు సురేష్ పెద్దపల్లి జిల్లా పరిధిలో ఎన్ని కబేరాలు ( గేదేలు, ఆవులు, ఎద్దులు) కోయడానికి ఎన్ని షాపులకు అనుమతులు ఉన్నాయో వివరాలు తెలుప గలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా కలెక్టరేట్ సి విభాగం కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి మండలం పెద్ద కాల్వల గ్రామానికి చెందిన బోంగు రాజమ్మ భర్త: మల్లయ్య తనకు బోదకాలు ఉన్నందున దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ డీఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.సుల్తానాబాద్ మండలం తోగ్రాయి గ్రామానికి చెందిన పాలకుర్తి లక్ష్మి గ్రామ శివారు సర్వే నెంబర్ 645 లో తమ కుటుంబానికి చెందిన భూములను తనకు తన కుమారునికి తెలియకుండా రెండవ కోడలు పాలకుర్తి రజిత తన పేరు మీద పహాణీలో పట్టాదారుగా నమోదు చేస్తుందని, చట్ట ప్రకారం చర్యలు తీసుకొని తమ భూమి తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డీఓ పెద్దపల్లి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణిలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ)

# రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి...

### టియుసిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావుపిలుపు..

### . తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభ




**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 16 /వైరా (అక్షరంన్యూస్)**
జూన్ 21, 22 తేదీలో నిజామబాద్ జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని ఈ సభలను జయప్రదం చేయాలనిజూన్ 21న భారీ కార్మిక ప్రదర్శన బహిరంగ సభ జరుగుతున్నది ఈ బహిరంగ సభలో టియుసిఐ ఆల్ ఇండియా అధ్యక్షులు అమ్రిష్ పటేల్ పాల్గొని ప్రసంగిస్తారని కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు సోమవారం తల్లాడ పట్టణంలో మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ సభల్లో ముఖ్యంగా దేశంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి రాబోయే కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాల కు వ్యతిరేకంగా మోడీ ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సవరణ పేరిట కార్మికులను పెట్టుబడిదారులకు కట్టు బానిసలు చేసే విధానాల వ్యతిరేకంగా పోరాడాలని ఈ మాసభల్లో ప్రధానంగా దేశంలో కార్మిక వర్గం ఎదురుకుంటున్న సమస్యలపై చర్చించటం జరుగుతుందని ఈ సభలకు తెలంగాణలో సింగరేణి, బీడీ, మున్సిపల్, భవన నిర్మాణరంగం, గ్రామపంచాయతీ మధ్యాహ్న భోజనం, మిషన్ భగీరథ, ఆశ, అంగన్వాడి, తదితర రంగాల నుండి కార్మికులు పాల్గొంటున్నారని వారు వివరించారు,టియసీఐ ఖమ్మం జిల్లా కార్యవర్గసభ్యులు షేక్ లాల్మియా మాట్లాడుతూ దేశంలో సంఘటిత అసంఘటిత రంగం హక్కులను హరించకపోతున్న తరుణంలో ఈ మహాసభలు జరుగుతున్నాయని వారి తరపున టి యు సి ఐ పోరాడుతుందని కనీస వేతనాల చెల్లింపు చట్ట ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ధరలకు అనుగుణంగా వేతనాలను సవరించవలసిన ప్రభుత్వాలు 12 సంవత్సరాలు నుంచి కనీస వేతనాలను జీవోలను విడుదల చేయకపోవడం దారుణమైన విషయమని వారు ఆరోపించారు, కనీస పెన్షన్ 9000 రూపాయలు నిర్ణయించాలని, జులై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెను కార్మిక వర్గం జయప్రదం చేయాలని వారు కోరారు జులై 22న ప్రతినిధుల మహాసభ జరుగుతుందని ఈ ప్రతినిధుల మహాసభను ఉన్నత విద్య మండలి మాజీ చైర్మన్ ఆహ్వానసంగా అధ్యక్షులు ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ప్రారంభిస్తారని వారు తెలిపారు కావున జూన్ 21 22 తేదీల్లో నిజామాబాదులో జరిగే రాష్ట్ర సభలను జయప్రదం చేయాలని వారు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో టియుసిఐ తల్లాడ బ్రాంచ్ కమిటీ నాయకులు టి శ్రీను రాఘవ నారాయణ వెంకటేశ్వర్లు సత్యం రామకృష్ణ రమణ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ సర్కార్ ప్రాధాన్యత జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జూన్ 16:**
రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన రైతు నేస్తం విడియో కాన్ఫరెన్స్ లో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, తహసీల్దార్ మోహెసిన్, ఎంపీడీఓ గార్లపాటి శ్రీనివాసులు, ఏఓ కాకి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, జిల్లా నాయకులు గాదె మహేందర్ రెడ్డి,మేకల నరేందర్, ఎండి ఇబ్రహీంపాషా, ఎండి బాషుమియా, లోనే శ్రావణ్ కుమార్,బంద కుమార్, తోటకూర రమేష్, కడారి రవి, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి , మలి దశ ఉద్యమకారుల వేదిక ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 16 (అక్షరంన్యూస్)**
ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ అనుదీప్ దరిశెట్టి కు తెలంగాణ తొలి , మలి దశ ఉద్యమకారుల వేదిక ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందించారు . సకల జనులు నిస్వార్థంగా , త్యాగనిరతితో ఆరు దశాబ్దాల పాటు చేసిన పోరాటాల ఫలితంగా , బలిదానాల వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని మీకు తెలుసు , దాదాపు ఆరు దశాబ్దాలపాటు సాగిన తొలి , మలి దశ ఉద్యమాలలో అనేక మంది ప్రాణాలు కోల్పోయినారు . 1300 మంది బలి దానాలకు పాల్పడ్డారు . ఇంత ఘనమైన చరిత్రను గత 10 ఏండ్ల కాలంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వము ఉద్దేశ పూర్వకంగానే ఉద్యమకారులను విస్మరించింది . ఫలితంగా ఉద్యమకారులు ఆర్థికంగా , మానసికంగా , ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారు . వారంతా తీవ్ర మనోవేదనకు లోనయ్యారు . గత ఎన్నికల సమయములో తెలంగాణ ఉద్యమకారుల గౌరవాన్ని ఇనుమడింపజేస్తామని , ఉద్యమ కారుల సంక్షేమానికి తోడ్పడతామని ఇచ్చిన వాగ్దానం , హామి , తెలంగాణ ఉద్యమకారులకు ఎంతో మానసిక స్థైర్యాన్ని , ఆనందాన్ని ఇచ్చింది . తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామిని నెరవేర్చి ఉద్యమ కారులు ఆత్మగౌరవంతో బతకడానికి తోడ్పడాలని కోరారు . అలాగే తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి , తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి , తెలంగాణ ఉద్యమ అమర వీరుల కుటుంబాలకు పెన్షన్ ఇవ్వాలి , తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలి , సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు వాటా కల్పించాలని విన్నవించుకున్నారు . ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు గోపగాని శంకర్ రావు , కె.వి కృష్ణారావు , పసుపులేటి నాసరయ్య , అర్వపల్లి విద్యాసాగర్ , సర్దార్ హుస్సేన్ , గుంటేటి వీరభద్రం , పగడాల నరేందర్ , రాచమళ్ళ ఉమా యాదవ్ , రెడ్డి బోయిన వరలక్ష్మి , సయ్యద్ అజీమ్ , అర్వపల్లి సుధాకర్ , జడల వెంకటేశ్వరరావు , ఫక్రుద్దీన్ , బట్టు రాజేంద్ర నాయక్ , షేక్ నాగుల్ మీరా , సయ్యద్ బురన్ , ఆసిఫ్ , దరిపల్లి వీరబాబు , పెళ్లూరి విజయ్ కుమార్ , అల్లిక సంతోష్ కుమార్ , అశోక్ సింగ్ , కామని అనంతలక్ష్మి , ధనలక్ష్మి , తిప్పర్తి నాగమణి , స్వరూప రెడ్డి , పద్మ , కమల , యాగలక్ష్మి , ఉల్లంగి పద్మ , ఇనుప శ్రీనివాస్ , గాలి రాము గౌడ్ , సైదులు , మునయ్య , అంకాల ఉపేందర్ , వెంకటేశ్వర్లు , బానోత్ ప్రసాద్ , కోరకొప్పు డేవిడ్ తదితరులు పాల్గొన్నారు .



## టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల. రంగారావుని ఘనంగా సన్మానించిన... 1984 -85 జి జె సి వైరా

### ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి స్నేహితులు..





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 16 /వైరా (అక్షరంన్యూస్)**
టిపిసిసి ప్రధాన కార్యదర్శిగా నియమితులైన కట్ల రంగారావు ని అతని స్నేహితులు వారి నివాసంలో కలిసి ఘనంగా సన్మానించి, పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. 1984 -85 సంవత్సరంలో వైరా లోని ప్రభుత్వ జిజేసి పాఠశాల నందు కలిసి చదువుకున్న రోజులు గుర్తు చేసుకున్నారు. తమ స్నేహితుడికి కాంగ్రెస్ పార్టీలో రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా అవకాశం లభించడం పట్ల చాలా సంతోషంగా ఉందని, ఈ అవకాశం కల్పించినందుకు కేంద్ర మాజీ మంత్రివర్యులు రేణుక చౌదరి కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో సూతకాని. కృపానందం, మల్లెల. రవీంద్ర ప్రసాద్, బత్తుల శ్రీనివాస్, బుగ్గినేని సైదులు, అతాహుల్ల, గజ్జల నరసింహారావు, కట్ల కోటయ్య, ఎస్కే మస్తాన్, ఎస్.కె మీరా, దానయ్య, చిట్టిబాబు, కరెంటు నాగేశ్వరరావు, చింతమాల రవికుమార్, కేశ రామారావు, బోనాల సీతారాములు ఉన్నారు

## మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి మద్దతుగా వెళ్లిన..

### వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లకావత్ గిరిబాబు ,



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 16 /వైరా (అక్షరంన్యూస్)**
మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫార్ములా ఈ రేస్ పై ఏసిబి విచారణ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ని సోమవారం తెలంగాణ భవన్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వక కలిసిన వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లకావత్ గిరిబాబు , బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు భూక్యా సంజీవ్ నాయక్ మరియు తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి తెలంగాణ భవన్‌లో మద్దతు తెలిపేందుకు వెళ్లిన. వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లకావత్ గిరిబాబు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 16 /వైరా (అక్షరంన్యూస్)**
మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫార్ములా ఈ రేస్ పై ఏసిబి విచారణ నేపథ్యంలో తెలంగాణ భవన్ లో మద్దతు తెలిపేందుకు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి తో కలిసి హాజరైన వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లకావత్ గిరిబాబు ఈ కార్యక్రమంలో నాయకులు సొసైటీ డైరెక్టర్ చాపలమడుగు రామ్మూర్తి, మండల నాయకులు తాళ్లూరి రామారావు, పురస్తపురి రామకృష్ణ పోతురాజు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం దృశ్య శ్రావణి ప్రారంభించిన ముఖ్యమంత్రి .. వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్న రైతులు





**జ్యోతి నగర్ ఎన్టిపిసి జూన్ 16 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
మేడిపల్లి రైతువేదిక లో సోమవారం రైతు నేస్తం కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.
తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి రాజేంద్ర నగర్ హైదరాబాద్ నుండి 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ లను ప్రారంభించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడారు . వారి వ్యవసాయంలో వారి అనుభవాలను విన్నారు.. రైతులను ఉదేశించే మాట్లాడుతూరైతులకు సంబంధించి రుణమాఫీ మరియు మరియు సన్న వడ్ల కు బోనస్ ఇవ్వడం జరుగుతుంది మరియు వానాకాలం 2025 సంబంధించిన పంట పెట్టుబడి సాయం 9 రోజుల 9 వేల కోట్లు పెట్టుబడి సాయం అందించడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమం మేడిపల్లి రైతు వేదిక నందు రామగుండం మండలం సంబంధించిన గ్రామాల నుంచి రైతులు హాజరు అయ్యారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె ప్రకాష్ ,వ్యవసాయ విస్తరణ అధికారి కె శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

## భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం - ఎమ్మార్వో బి బాలకిషన్




**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జూన్ 16(అక్షరం న్యూస్)**
గంగారం మండలం లోని భూభారతి భూ సమస్యలు పరిష్కారం అవుతాయని స్థానిక ఎమ్మార్వో బి బాలకిషన్ అన్నారు సోమవారం మండలం లోని మ(రిగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు ఈమేరకు గ్రామంలో ని రైతుల సమస్యలను దరఖాస్తు రూపంలో స్వీకరించారు భూ సమస్యలకు సంబంధించిన సూమారు 15దరఖాస్తులను గ్రామంలో ని రైతులు ఆర్జీ చేసుకున్నట్లు ఎమ్మార్వో వెల్లడించారు దీంతో 17 గ్రామాల్లో రెవెన్యూ సదస్సు నిర్వహించినట్లు పేర్కొన్నారు ఇప్పటి వరకు మండలం లో మొత్తం 458 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు ఈకార్యక్రమంలో ఎంఆర్ ఐ డి శ్రీనివాస్ ఎఎస్ ఓ సుమలత జూనియర్ అసిస్టెంట్ దుర్గం రవీందర్ రాధాకృష్ణ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలకల పంపిణీ



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జూన్ 16:**
మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న బాలబాలికలకు సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి స్టేషన్ ఆధ్వర్యంలో పలకలు బల్పాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షులు లయన్ కందుల అనిల్ కుమార్, కార్యదర్శి కరీంకొండ ప్రదీప్,కోశాధికారి కోళ్ల రాజు గౌడ్, పూర్వ క్లబ్ అధ్యక్షులు మంచోజు లక్ష్మీనారాయణ, సీనియర్ క్లబ్ నాయకులు కూరెల్లి వేద కుమార్ గుప్తా, ఎండి రహీం పాషా, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# వైరా ఎస్ ఐ చొరవతో 6 గురు దివ్యాంగులకు కృత్రిమ కాళ్ళు ఏర్పాటు ..




**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 16 /వైరా (అక్షరంన్యూస్)**
విధి వారి జీవితాలతో ఆటలాడుకుంది. ప్రమాదాలు, అనారోగ్య పరిస్థితులలో కాళ్ళు కోల్పోయి దివ్యంగులుగా మారిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలువురికి వైరా ఎస్ ఐ పుష్పాల రామారావు చొరవతో అదునాతన కృత్రిమ కాళ్ళను సోమవారం గుంటూరు మంగళగిరి లో అందించారు.... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాములోని మంగళగిరి లో రోటరీ క్లబ్ అఫ్ మంగళగిరి, రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ల సౌజన్యముతో ఉచిత క్యాంపు ఏర్పాటు చేయగా క్యాంపు నిర్వాహకులతో మాట్లాడి..ఈ క్యాంపు లో ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం నుండి తాళ్లూరి జనార్ధన్, కారేపల్లి మండలం నుండి గుగులోత్ సాలి, ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి కి చెందిన కుక్క బాపు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలము మారుమూల ఆదివాసీ గూడెం గుండాల పాడు కు చెందిన కారం గంగరాజు, పాల్వంచ టౌన్ కు చెందిన మడుగుల చంద్రకళ, బూర్గంపహాడ్ మండలం పినపాక కు చెందిన మేకల కృష్ణఅర్జునరావు లు మధుమేహం, రోడ్డు ప్రమాదం, విద్యుత్ షాక్ ల వలన తమ కాళ్ళను కోల్పోయి తమ దైన%శీ%దిన కార్యకలాపాలు కు ఇబ్బందులు ఎదుర్కుంట చేతి కర్ర వూతంగనో, కష్టంగా ఇంటివద్దనే ఉంటున్నారు.. వీరి వివరాలు తెలుసుకున్న పోలీస్ అధికారి పుష్పాల రామారావు రోటరీ క్లబ్ మంగళ గిరి, సంప్రంధించి వారి సహకారముతో ఈ 6(ఆరుగురుకి ) కొలతలు చేపించి వీరికి అదునాతమైన ప్రొస్తేటిక్ కృత్రిమ కాళ్ళను ఏర్పాటు చేపించి మంగళగిరి లో ఈరోజు అందించారు. తక్కువ బరువు, ఎక్కువ నాణ్యత ఉన్న ఈ కృత్రిమ ప్రొస్తేటిక్ కాలు తో.సాధారణ నడకతోపాటు ద్విచక్ర వాహనాలు కూడా నడపవచ్చు..ఈరోజు ఈ ఆరుగురు దివ్యంగులు తమ కుటుంబాలతో వచ్చి స్థానిక వైరా స్టేషన్ ఎందు ఎస్ఐ పుష్పాల రామారావు ను కలిసి ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ , రోటరీ క్లబ్ మంగళ గిరి, జూబ్లీహిల్స్ కు వైరా ఎస్సై పుష్పాల రామారావు కు కృతజ్ఞతలు తెలిపారు..













## విద్యా హక్కు చట్టానికి నారాయణ తూట్లు..

### ఫీజులు నియంత్రణపై విద్యాశాఖ నిఘ కరవు.. నారాయణ విద్యాసంస్థలకు అధికారులు అండ.. ఏఐఎస్ఎఫ్ ఆందోళనతో దిగి వచ్చిన అధికారులు. నారాయణ విద్యాసంస్థల బుక్స్,యూనిఫామ్ గౌడౌన్స్ సీజ్..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 16 (అక్షరంన్యూస్)**
ఖమ్మం:రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా ఫీజులు దోపిడీకి పాల్పడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులు తనిఖీలు శూన్యమనీ విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ రంగురంగుల బ్రోచర్లతో విద్యార్థుల తల్లిదండ్రులను బురిడీ కొట్టిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి కార్యదర్శి ఇటికాల రామకృష్ణ ప్రభుత్వం డిమాండ్ చేశారు, సోమవారం ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో నారాయణ విద్యాసంస్థల అధిక ఫీజులు తగ్గించాలని ఆందోళన నిర్వహించగా అధికారులు దిగివచ్చి నారాయణ విద్యాసంస్థలపై అర్బన్ ఎంఈఓ శైలజ ఆధ్వర్యంలో గోడౌన్స్ ను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజులు పేరుతో వసూలు దందా కొనసాగిస్తున్నారన్నారు విద్యను అంగడి సరుకుగా మార్చేసి అడ్మిషన్ తీసుకోవాలంటే డొనేషన్లు బుక్స్ కు సపరేటు యూనిఫామ్ కు సపరేట్ అని ఐఐటి ఫౌండేషన్ కు వేరే ఫీజు అని ఇలా రకరకాల కోర్సులు బ్రోచర్స్ తో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారన్నా అయినా ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తుందే తప్ప ఫీజులు నియంత్రించడంలో వైఫల్యం చెందిందన్నారు పేద విద్యార్థి తల్లిదండ్రులను ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలు ఆసరాగా చేసుకొని కాసులు వసూలుకు పాల్పడుతున్న విద్య హక్కు చట్టాన్ని తుంగలో తొక్కి అక్రమావస్తులకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజులు వివరాలను నోటీసు బోర్డులో ఉంచాలి విద్య హక్కు చట్టం ప్రకారం విద్యకు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఎస్సీ ఎస్టీ బీసీ వికలాంగులు పేదల వర్గాల విద్యార్థులకు 25% పీజి రాయితీ ఇవ్వాలని ఇది ఏ కోశానా అమలు జరగడం లేదన్నారు జీవో నెంబర్ 42, 2010 ప్రకారం డొనేషన్లు క్యాప్టేషన్ ఫీజులు వసూలు చేయరాదని ఆట స్థలం తప్పనిసరిగా మున్సిపాలిటీ పరిధిలో 1000 చదరపు మీటర్లు ఉండాలని నిబంధనలు ఉన్నా ఆ నిబంధన తుంగలో తొక్కి తముష్టానుసారంగా వ్యవహరిస్తున్న జిల్లా విద్యాశాఖ మాత్రం నిమ్మకు నిరత్తినట్టుగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు నారాయణ విద్యాసంస్థలు ఒక ఇల్లును తీసుకొని అందులో బుక్స్ యూనిఫామ్ స్పోర్ట్స్ డ్రెస్సులు షూస్ ఇంకా కొన్ని రకాల వస్తువులను గోడౌన్స్ లో పెట్టి లక్షల రూపాయల దందాను నడుపుతున్న జిల్లా విద్యాశాఖ అధికారులకు మాత్రం అంటి అంట వివరించడం చాలా బాధాకరం అన్నారు.తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై దాడులు నిర్వహించి పర్మిషన్ లేనటువంటి విద్యాసంస్థలను తక్షణమే సీజ్ చేయాలని చెప్పని ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఖమ్మం జిల్లా సమితి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ నాగులమేరా మధు జిల్లా నాయకులు మనోజ్ గోపి పవన్ వినయ్ లక్ష్మణ్ గౌతమ్ సురేష్ నాగరాజు ఉమా చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## మీ ఇంటి పెద్దకొడుకుగా చెప్తున్నా.. అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తా... నాదీ హామీ..

### ఇచ్చిన హామీల్లో కొన్ని అమలు చేశాం.... మిగిలినవి కూడా చేస్తాం.. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 16 (అక్షరంన్యూస్)**
నేలకొండపల్లి : అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే బాధ్యత... మీ ఇంటి పెద్దకొడుకుగా నాదీ హామీ అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల పర్యటనలో భాగంగా గువ్వలగూడెంలో అంతర్గత సీసీ రోడ్లకు, కోరట్లగూడెం, ముటాపురం గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా వివిధ పార్టీలకు చెందిన పలువురికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. పలుచోట్ల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలో ఇచ్చిన హామీలు అనేకం అమలు చేసిందని.... రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినా మిగిలిన హామీలను కూడా అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు రాలేదని ఎవరూ బాధపడొద్దని .... విడతల వారీగా అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. దాదాపుగా ప్రతీ ఇంటికి ఏదో ఒక్క సంక్షేమ పథకం చేర్చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాల్లో మంత్రితో పాటు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి , పలువురు జిల్లా, నియోజకవర్గ, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## మద్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళశాలలో అడ్మిషన్లు ప్రిన్సిపాల్ అశోక్




**మద్నూర్ / జూన్ 16 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**
మద్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ల ప్రక్రియ దోస్త్ యాప్ ద్వారా పొందవచ్చునని ప్రిన్సిపాల్ అశోక్ తెలిపారు. ఇంటర్ సప్లమెంటరీ రిజల్ట్ రావడం తో ఉమ్మడి మండలాల విద్యార్థులు డిగ్రీ అడ్మిషన్ పొందాలని కోరారు. మద్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1) ఎంపిసి 2) బిజడ్సీ, 3) బి.ఏ, 4) బి. కామ్. కోర్సులు అందుబాటులో ఉండటంతో ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులు వారికి ఇష్టం ఉన్నా కోర్సులలో దోస్త్ యాప్ ద్వారా మద్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పొంది ఉన్నత విద్యా పొందాలని కోరారు. విద్యార్థుల శాతం అడ్మిషన్ల సంఖ్య పెరుగుదలతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిగ్రీ క్లాసులు ప్రారంభం కావడం జరుగుతుందని తెలిపారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ మాట్లాడుతూ ఇంటర్ ఉత్తీర్ణులైన విద్యార్థులకు మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ప్రారంభం కావడం తో విద్యార్థులు లోకల్ ఏరియాలో ఉన్నత విద్యా డిగ్రీ పూర్తి చేసోవచ్చునని తెలిపారు. ముఖ్యం గా తల్లిదండ్రులు తమ ఆడ పిల్లలకు ఉన్నత చదువు దూర ప్రాంతాలకు పంపించకుండా లోకల్ లో ఉన్నటువంటి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు చేర్పించి ఆడ పిల్లలకు ఉన్నత విద్యా అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు తొడ్పాటు అందించాలని కోరారు. డిగ్రీ విద్యా ద్వారా ఉన్నత ఉద్యోగాలు, గ్రూప్ -1, గ్రూప్ -2, ఎస్సై, బి. ఏడ్ ద్వారా ఉపాధ్యాయులు, ఆయా శాఖలలో ఉన్నత ఉద్యోగాలకు అర్హులు అవుతారని తెలిపారు. దోస్త్ యాప్ ద్వారా డిగ్రీ అడ్మిషన్లు పొందాలని కోరారు. ఉమ్మడి మండలాల విద్యార్థులకు ఉన్నత విద్యా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ద్వారా ఉచితంగా దొరకడం జరుగుతుందని తెలిపారు.

## ఘనంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు..







**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 16/ వైరా (అక్షరంన్యూస్)**
వైరా మున్సిపాలిటీ నాలుగో వార్డు ద్వారకా నగర్ నందు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు 63 వ జన్మదిన వేడుకలు బోళ్ళ గంగారావు ఆ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టి ఘనంగా నిర్వహి ంచారు. వైరా మున్సిపాలిటీ ద్వార కా నగర్ నాలుగో వార్డ్ నందు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు 63వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బోళ్ళ గంగారావు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పదం నడిపించే గొప్ప దార్శనికత కలిగిన గొప్ప రాజకీయ నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పేరుతో ప్రజలకు దగ్గర ప్రజా సమస్యలు తెలుసుకొని రాష్ట్రం మొత్తం పాదయాత్ర నిర్వహించి కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావడానికి నిరంతర శ్రామికుడిగా పోరాడిన పోరాట పటిమగలిగిన గొప్ప నాయకుడు భట్టి విక్రమార్క ని వారికి ఇంకెన్నో మంచి పదవులు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు ఆ దేవుడు ప్రసాదించాలని ప్రజలకు సుస్థిరమైన పాలన అందించాలని మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించాలని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లే శక్తిని అతనికి ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మరొక్క మారు జన్మదిన వేడుకలు సందర్భంగా భట్టి విక్రమార్క కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు పమ్మి అశోక్, వాడపల్లి రామారావు, శీలం చంద్రశేఖర్ రెడ్డి, షేక్ పండు, మరియు ద్వారానగర్ యూత్, మహిళలు, అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు..

## 13వ వార్డులో పైపులైన్ మరమ్మత్తుల పనులను పరిశీలించిన..
### టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 16/ వైరా (అక్షరంన్యూస్)** వైరా మున్సిపాలిటీ 13వ వార్డులో ఎండిఓ ఆఫీస్ రోడ్డు మరియు ఎండిఓ ఆఫీస్ పరిసరాలలో సరైన నీటి సదుపాయం లేనందువలన అట్టి నీటి సదుపాయం కొరకు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చొరవతో మంజూరై నటువంటి పైపులైన్ మరమత్తు టిపిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు సయ్యద్ అన్వర్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కట్ల నాగరాజు రేచర్ల పుల్లయ్య బండ్ల కృష్ణ శేఖర్ తదితరులు ఉన్నారు.

## పిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణకు ఘనసన్మానం..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 16/ వైరా (అక్షరంన్యూస్)**
కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవలే ప్రకటించిన పిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్య నారాయణకు వైరా నియోజకవర్గ ముసలమడుగు గ్రామ మాజీ సర్పంచ్. చింతనిప్పు కరుణాకర్ ఆధ్వర్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘన సన్మాన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు సత్తెనపల్లి నరసింహారావు, మాజీ ఎంపీటీసీ. తడికమళ్ల నాగేశ్వరావు. నర్వనేని యుగంధర్, రామకృష్ణ, ప్రేమరాజు,యాకోబు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్తుల అభిప్రాయాలను తెలుసుకుని సమస్యలు పరిష్కరించాలి
## – కొత్తపల్లి మాజీ సర్పంచ్ జితేందర్ రెడ్డి



**కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 16 (అక్షరం న్యూస్)**
తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలో తమ ప్లాట్లలో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి దారిగా మార్చారన్న ఆరోపణలపై స్పందిస్తూ స్థానిక మాజీ సర్పంచ్ ఇనుకొండ జితేందర్ రెడ్డి సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ....ఎమ్మెల్యే కవ్వంపల్లికి మంత్రి పదవి రాకపోవడాని తన పి.ఏ అరాచకాలే ప్రదాన కారణమన్న విషయం నియోజకవర్గం మొత్తానికి తెలుసని అయినా పి.ఏ మురళీధర్ రెడ్డి సూచనల ప్రకారమే ఎమ్మెల్యే తన కార్యచరణను అవలంభిస్తున్నాడని ఆరోపించారు. ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కు వచ్చే ఫిర్యాదులపై క్షుణ్ణంగా పరిశీలించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని సమస్యలు పరిష్కరిస్తేనే ప్రజలకు ఎటువంటి నష్టం జరుగదన్నారు. గతంలో కూడా పి.ఏలుగా ఉన్న అనుచరుల తప్పుడు సమాచారంతో ఇసుక క్వారీ విషయంలో వేబ్రిడ్జి టోకెన్ గదులను కూల్పించి ఆనందం పొంది ప్రజలకు ఎమ్మెల్యే నష్టమే చేశాడని,వెంచర్ దారి విషయంలో దాదాపు 70శాతం నక్షప్రకారమే సర్వేయర్ తో కొల్పించి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా 30 ఫీట్లతో రెండు దారులు ఏర్పాటు చేస్తే స్థానిక నాయకుల తప్పుడు సమాచారంతో ఆలోచించకుండా ఇప్పుడు కూడా ఎమ్మెల్యే గ్రామస్తులకు నష్టమే చేశాడని ఆరోపించారు.గ్రామానికి చెందిన నర్సింహ రెడ్డి, చంద్రారెడ్డి ప్రజల కోసం ఎదైనా చెసే ముందు ప్రజలను విచారించి చేయాలని గతంలో ఎమ్మెల్యేకు సూచించినప్పటికీ మళ్ళీ అదే విధంగా అనుచరుల మాట ప్రకారమే ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నాడని నిజంగా ప్రజలకు మేలు చేసే ఉద్దేశమే ఉంటే ప్రజాభిప్రాయాన్ని సేకరించి మాత్రమే పనులు చేయాలని హితవు పలికారు.కొత్తపల్లిలో దారి విషయంలో ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా సర్వేయర్లపై ఒత్తిడి తెచ్చి ఎమ్మెల్యే తప్పుడు సర్వే చేయించారని ఆరోపిస్తూ దీనిపై న్యాయం జరిగే వరకు పై అధికారులకు చేరే విధంగా ప్రయత్నం చేస్తానని గ్రామస్తులు ఒక్కలిద్దరూ చెప్పిన విధంగా అనుసరిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని ఎమ్మెల్యేను కోరారు.గతంలో ఇసుక క్వారీ ద్వారా రేణికుంటలో సుమారు 50ట్రాక్టర్లు నడిచి డ్రైవర్లు,కూలీలు జీవనొపాది పొందేవారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కాంగ్రెస్ నాయకులే ట్రాక్టర్ ల ద్వారా అక్రమంగా ఇసుక దందా చేస్తుండగా పోలీసులు మాత్రం సాదారణ వ్యక్తుల ట్రాక్టర్లనే పట్టుకుంటున్నారని దీనిపై చర్యతీసుకుని సాండ్ టాక్స్ ను పునరుద్ధరించాలని కోరారు. 1996లో సర్పంచ్ గా తాను చెసిన అభివృద్ధికి తనను గ్రామ ప్రజలు మూడు సార్లు సర్పంచ్ గా గెలిపించుకున్నారని ఇప్పుటి వరకు గ్రామస్తులందరం ఎలాంటి కక్షలు లేకుండా ఐక్యమత్యంగా ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసుకున్నామని జెడ్పీటీసీగా పనిచేసిన కూడా రాజకీయంగా ఎటువంటి కక్షలు చూపెట్టకుండా ఎంతో మందికి సహాయ సహకారాలు అందించానన్నారు. అరాచకాలు చేసే పి.ఏ మురళీధర్ రెడ్డిని పక్కన పెడితేనే నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి నష్టం జరగకుండా ఎమ్మెల్యేకు చెడ్డపేరు రాకుండా ఉంటుందని ఎమ్మెల్యే కవ్వంపల్లిని జితేందర్ రెడ్డి సూచించారు. సమావేశంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కుంభమేళాలో తొక్కిసలాట జరగలేదా.. యోగి రాజీనామా చేశారా..?
### : బెంగళూరు ఘటనపై ఖర్గే





ఆర్‌సీబీ విజయోత్సవ కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాట ఘటన యావత్తు దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. గత బుధవారం చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన ఈ తొక్కిసలాటలో 11 మంది మరణించగా.. అనేక మంది గాయపడ్డారు. ఈ ఘటన నేపథ్యంలో అధికార కాంగ్రెస్‌పై బీజేపీ నేతలు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఈ ఘటన చోటు చేసుకుందంటూ ఆరోపిస్తున్నారు. ఈ మేరకు ఘటనకు బాధ్యత వహిస్తూ.. సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, హోంమంత్రి జి పరమేశ్వర రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో తొక్కిసలాట ఘటనపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తాజాగా స్పందించారు. ఇది కేవలం ప్రమాదమేనని, ఉద్దేశపూర్వకంగా జరిగింది కాదని పేర్కొన్నారు. ఇంతకు ముందు ఇలాంటి ఘటనలు అనేకం చోటుచేసుకున్నాయని చెప్పారు. 'కుంభమేళా సమయంలో జరిగిన తొక్కిసలాటకు ఎవరైనా రాజీనామా చేశారా..? అక్కడ లక్షలాది మంది పుణ్య స్నానాలు చేశారు. మృతదేహాలు తేలడం చూశాం. అంతేకాదు, కొవిడ్ సమయంలో కూడా చాలా మంది మరణించారు. వీటికి బాధ్యత వహిస్తూ యోగి (యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను ఉద్దేశిస్తూ) రాజీనామా చేశారా..?' అని ఖర్గే ప్రశ్నించారు. ఘటన ఉద్దేశపూర్వకంగా జరిగి ఉంటే చర్యలు తీసుకుంటామన్నారు. కానీ ఇది ప్రమాదవశాత్తూ జరిగిందని, ఈ ఘటనపై తమ నాయకులు ఇప్పటికే క్షమాపణలు కూడా చెప్పారని ఖర్గే చెప్పుకొచ్చారు.కాగా, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా ఇటీవలే ఇదే తరహా వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. 'ఇలాంటి ఘటనలు చాలా జరిగాయి. ఇంతకంటే దారుణమైనవి చోటుచేసు కున్నాయి. కుంభమేళాలోనూ తొక్కిసలాట జరిగింది. 50-60 మంది చనిపోయారు.

నేను ఘటనను సమర్థించడం లేదు. జరిగిందంతే' అని మీడియా సమావేశంలో వ్యాఖ్యానించారు.కాగా, పద్దెనిమిదేండ్ల నిరీక్షణ తర్వాత ఐపీఎల్ టైటిల్‌ని గెలుచుకున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టును సత్కరించేందుకు కాంగ్రెస్ సారథ్యంలోని కర్ణాటక ప్రభుత్వం గత బుధవారం నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది.

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల తొక్కిసలాట జరిగి 11 మంది మరణించగా, సుమారు 50 మంది గాయపడ్డారు. ఈ ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరే కారణమని, ముందు జాగత్తగా తగిన ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ ఆరోపించింది.

# 3వేలు దాటిన యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు..?



పస్తుతం ఎక్కడ చూసినా ఆన్‌లైన్ చెల్లింపులే జరుగుతున్నాయి. చిన్న మొత్తం నుంచి పెద్ద మొత్తంలో యూపీఐ ద్వారానే లావాదేవీలు జరుపుతున్నారు. గూగుల్‌పే, ఫోన్ పే, పేటీఎం తదితర యాప్స్ సహాయంతో డిజిటల్ పేమెంట్స్ చేస్తున్నారు. టీ దుకాణంలో రూ.10 పెట్టి ఛాయ్ తాగినా సరే యూపీఐ చేసేస్తున్నారు. ప్రస్తుతం భారతదేశంలో ప్రభుత్వం యూపీఐ డిజిటల్ చెల్లింపులను పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. అయితే, త్వరలోనే యూపీఐ లావాదేవీలపై మర్చెంట్ ఛార్జీల)ను యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ చెల్లింపులపై మర్చంట్ డిస్కౌంట్ రేటు)ను తిరిగి ప్రవేశపెట్టే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. మర్చంట్ టర్నోవర్ కంటే ట్రాన్సాక్షన్ విలువ ఆధారంగానే ఛార్జీలను వసూలు చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. రూ.3 వేల కంటే ఎక్కువ ఉన్న అన్ని యూపీఐ చెల్లింపులపై ఈ ఛార్జీలను విధించే అవకాశం ఉందని తెలుస్తోంది. చిన్న మొత్తాలపై మాత్రం ఎలాంటి ఫీజులు ఉండవని సమాచారం. ప్రస్తుతం ఈ ప్రతిపాదన ప్రధానమంత్రి కార్యాలయం, ఆర్థిక వ్యవహారాల శాఖ, ఆర్థిక సేవల విభాగం ఉన్నతాధికారుల మధ్య చర్చల దశలో ఉన్నట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంటోంది.దేశవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు యూపీఐ, రూపే లావాదేవీలపై అన్ని రకాల ఎండీఆర్ ఛార్జీలను ప్రభుత్వం 2022లో రద్దు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఛార్జీలను తిరిగి తీసుకురావడం వల్ల యూజర్లపై నేరుగా ఎలాంటి ప్రభావం ఉండబోదని తెలుస్తోంది. ఎందుకంటే ఈ లావేదేవీల కోసం యూజర్ల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోరు. కాకపోతే దీనివల్ల వ్యాపారులు మళ్లీ నగదు చలామణికి మొగ్గు చూపే అవకాశాలున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.రికార్డుస్థాయికి యూపీఐ లావాదేవీలు.. యూపీఐ.. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా దీనిని అభివృద్ధి చేసింది. డిజిటల్ పేమెంట్స్‌లో యూపీఐ సరికొత్త విప్లవం సృష్టించిందని చెప్పొచ్చు. ఇక ఈ ఏడాది యూపీఐ లావాదేవీలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. మే నెలలో రూ.25.14 లక్షల కోట్ల లావాదేవీలు జరిగినట్లు ఎన్‌పీసీఐ వెల్లడించింది. అంతక్రితం నెలలో జరిగిన రూ.23.94 లక్షల కోట్ల లావాదేవీలతో పోలిస్తే ఐదు శాతం అధికమయ్యాయని తెలిపింది. సంఖ్యాపరంగా చూస్తే 1,867.7 కోట్ల లావాదేవీలు జరిపారు. అలాగే ఏప్రిల్ నెలలో ఇది 1,789.3 కోట్ల లావాదేవీలు జరిగాయి. క్రితం ఏడాది ఇదే నెలలో జరిగిన రూ.20.44 లక్షల కోట్ల యూపీఐ లావాదేవీలతో పోలిస్తే మాత్రం 23 శాతం వార్షిక వృద్ధి నమోదైందని పేర్కొంది.

# దేశంలో 7,121కి పెరిగిన క్రియాశీల కేసులు..
## 24 గంటల్లో ఆరుగురు మృతి



దేశంలో మరోసారి కరోనా వైరస్ కలకలం సృష్టిస్తోంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. ఇక నిన్న ఒక్కరోజే 300కిపైగా కొత్త కేసులు వెలుగు చూశాయి. దీంతో దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 7 వేలు దాటింది.

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం.... మంగళవారం ఉదయం 8 గంటల నుంచి బుధవారం ఉదయం 8 గంటల వరకూ 306 మందికి పాజిటివ్‌గా తేలింది. కేరళలో అత్యధికంగా నిన్న ఒక్కరోజే 170 కేసులు బయటపడ్డాయి. ఆ తర్వాత గుజరాత్‌లో 114 కేసులు వెలుగు చూశాయి. తాజా కేసులతో కలిపి దేశంలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121కు పెరిగింది. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ 8,573 మంది మహమ్మారిబారి నుంచి కోలుకున్నారు. 24 గంటల్లో ఆరు మరణాలు సంభవించాయి. మహారాష్ట్రలో ఒకరు, కర్ణాటకలో ఇద్దరు, కేరళలో ముగ్గురు కొవిడ్ కారణంగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఈ ఏడాది ఇప్పటి వరకూ కరోనా కారణంగా మరణించిన వారి సంఖ్య 74కి ఎగబాకింది. రాష్ట్రాల వారీగా కొవిడ్ కేసులు ఇలా.. కేరళ రాష్ట్రంలో అత్యధికంగా 2,223 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. ఆ తర్వాత గుజరాత్ (1,223), ఢిల్లీ (757), పశ్చిమ బెంగాల్ (747), మహారాష్ట్ర (615), కర్ణాటక (459), ఉత్తరప్రదేశ్ (229), తమిళనాడు (204), రాజస్థాన్ (138), హర్యాణా (125), ఆంధ్రప్రదేశ్ (72), మధ్యప్రదేశ్ (65), ఛత్తీస్‌గఢ్ (48), బీహార్ (47), ఒడిశా (41), సిక్కిం (33), పంజాబ్ (33), తెలంగాణ (11), జార?ండ్ (10), పుదుచ్చేరి (10), జమ్ము కశ్మీర్‌లో తొమ్మిది, అస్సాం, గోవా రాష్ట్రాల్లో ఆరు చొప్పున, ఛండీగఢ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో మూడు చొప్పున, హిమాచల్ ప్రదేశ్‌లో రెండు కేసులు, మణిపూర్, త్రిపుర రాష్ట్రాల్లో ఒక్కో కేసు




# ఔషధానికి ఏఐ దన్ను

**పర్సనలైజ్డ్ మెడిసిన్‌లో అత్యాధునిక ఏఐ ఆధారిత జెనోమిక్ సొల్యూషన్స్ ఎంజీఐ టెక్‌తో జీనీపవరెక్స్ వ్యూహాత్మక భాగస్వామ్యం**

లైఫ్‌సైన్సెస్ రంగంలోనూ కృత్రిమ మేధస్సు (ఏఐ) శరవేగంగా విస్తరిస్తోంది. మారుతున్న జీవనశైలికి అనుగుణంగా పొంచి ఉన్న ప్రాణాంతక వ్యాధులను జన్యు శాస్త్రం సాయంతో నిర్మూలించే అధ్యయనంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ కీలకంగా మారుతున్నదిప్పుడు. జెనోమిక్స్ ఆధారంగా పర్సనలైజ్డ్ మెడిసిన్ ఆవిష్కరణలో దూసుకుపోతున్న హైదరాబాదీ ఏఐ-ఆధారిత జీనీపవరెక్స్.. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది, సింగపూర్ కేంద్రంగా పనిచేస్తున్న ఎంజీఐ టెక్ కంపెనీ లిమిటెడ్‌కు కీలక భాగస్వామిగా మారింది. ఈ రెండు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందంతో జన్యుశాస్త్ర అధ్యయనంలో ఎన్నో అంతు చిక్కని, సుదీర్ఘకాలంగా వేధించే మొండి వ్యాధులకు కూడా సులభమైన రీతిలో కచ్చితత్వంతో పనిచేసే మందులను తయారు చేసే వీలుంటుంది. అత్యాధునిక సీక్వెన్సింగ్, ఏఐ ఆధారిత విశ్లేషణ, ప్రెడిక్టివ్ హెల్త్‌కేర్, ప్రెసిషన్ మెడిసిన్, దీర్ఘకాలిక వ్యాధులపై అధ్యయనంలో ఈ సంస్థల భాగస్వామ్యం కీలక మలుపు కానుంది. అత్యంత ప్రభావవంతంగా పనిచేసే పర్సనలైజ్డ్ మెడిసిన్ తయారీ, క్లినికల్ గ్రేడ్ జన్యు సేవలు, జన్యు శాస్త్రం, బయో ఇన్ఫర్మేటిక్స్ వంటి అంశాల్లో ఈ కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా సేవలు అందించనున్నాయి. ఏఐ ఆధారిత డేటా, సీక్వెన్ ప్లాట్‌ఫారంలను కలిగిన ఎంజీఐతో కలిసి పనిచేయడంలో జన్యుశాస్త్రంతో కూడిన వ్యక్తిగత వైద్య సేవల్లో గేమ్ ఛేంజర్‌గా మారుతుందని జీనీపవరెక్స్ వ్యవస్థాపకులు డా. కళ్యాణ్ రామ్ ఉప్పలూరి తెలిపారు. ఎంజీఐ వద్ద ఉన్న అత్యంత బలమైన సీక్వెన్సింగ్ ఫ్లాట్‌ఫారంలను తమవద్ద ఉన్న ఏఐ ఆధారిత టెక్నాలజీతో సమ్మిళతం చేయనున్నట్టు చెప్పారు. దీంతో మరింత కచ్చితత్వంతో, లోతైన వివరణాత్మక ఫలితాలను పొందడానికి వీలుంటుందని, దీంతో సకాలంలో ఆరోగ్య సంరక్షణకు నివారణ పరిష్కారాలను పొందవచ్చని జీనీపవరెక్స్ ఎండీ డా. హిమ జ్యోతి చల్లా పేర్కొన్నారు. అనంతరం ఎంజీఐ టెక్ కంపెనీ ఆసియా-పసిఫిక్ జీఎం రాయ్ టాన్ మాట్లాడుతూ.. 'పర్సనలైజ్డ్ మెడిసిన్‌లో వైద్య సేవలు అందించడంలో ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం కీలకపాత్రను పోషించనుంది. జీనీపవరెక్స్ వద్ద ఉన్న వినూత్న ఏఐ ఆధారిత విశ్లేషణలతో అధునాతన జన్యు సాంకేతికతలను అనుసంధానం చేయడం వలన ఊహించని స్థాయిలో సత్ఫలితాలు పొందే వీలుంటుంది' అన్నారు.

అంతర్జాతీయ స్థాయికి..హైదరాబాద్‌కు చెందిన జీనీపవరెక్స్ దేశవ్యాప్తంగా ఏఐ ఆధారిత జెనోమిక్ హెల్త్‌కేర్ సేవలను అందిస్తోంది. నాన్-కమ్యూనికెబుల్ వ్యాధుల నివారణకు అవసరమైన వైద్య సేవలను అందించడంలో జీనీపవరెక్స్ ప్రసిద్ధి చెందింది. గుండె సంబంధిత వ్యాధులు, డయాబెటిస్, వంశపారంపర్యంగా వచ్చే క్యాన్సర్లు, ఫార్మాకో జెనోమిక్స్, దీర్ఘకాలిక, జీవనశైలి సంబంధిత వ్యాధుల స్థితిగతులను అత్యంత కచ్చితత్వంతో అంచనా వేస్తూ అధునాతన వైద్యానికి అవసరమైన టెక్నాలజీని అందిస్తోంది. అదేవిధంగా సింగపూర్ కేంద్రంగా 6 ఖండాల్లో విస్తరించిన ఎంజీఐ టెక్ కంపెనీ లిమిటెడ్ సంస్థ.. లైఫ్‌సైన్స్ ఆర్‌అండ్‌డీ అంశాల్లో అగ్రగామిగా ఎదిగింది. అత్యంత సమర్థవంతమైన క్లినికల్ గ్రేడ్ జీన్ సీక్వెన్సర్లను స్వతంత్రంగా అభివృద్ధి చేసి, భారీగా ఉత్పత్తి చేయగల కొన్ని సంస్థలలో ఎంజీఐ ఒకటి. కాగా, జన్యుశాస్త్ర పరిశోధనలో ఈ రెండు సంస్థల కలయికతో హైదరాబాద్‌కు చెందిన జీనీపవరెక్స్ అంతర్జాతీయ స్థాయిలో జన్యు సంబంధిత సేవలను అందించే సంస్థగా నిలవనుంది.

# బిజినెస్



## విమాన మృతుల కుటుంబాలకు రూ.కోటి..

**పరిహారం ప్రకటించిన టాటా గ్రూప్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్**

అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబాలకు టాటా గ్రూప్స్ పరిహారం ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ ప్రకటించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. ఈ క్షణంలో తమ బాధ వర్ణనాతీతమని చంద్రశేఖరన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐ 171 విమాన ప్రమాదం విషాద సంఘటనతో తాము తీవ్రంగా వేదనకు గురయ్యామని.. ఈ సమయంలో తాము అనుభవిస్తున్న దుఃఖాన్ని వ్యక్తపరిచేందుకు పదాలు కూడా లేవని పేర్కొన్నారు. తమ ఆలోచలన్నీ ప్రమాదంలో ప్రియమైన వారిని కోల్పోయిన వారి, గాయపడ్డవారి కుటుంబాలతోనే ఉన్నాయని చంద్రశేఖరన్ సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. విషాదంలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి వ్యక్తి కుటుంబానికి రూ.కోటి పరిహారాన్ని ఎయిర్ ఇండియా అందిస్తుందని వెల్లడించారు. గాయపడ్డ వారి వైద్య ఖర్చులను భరించనున్నట్లు వెల్లడించారు. అవసరమైన మద్దతు అందేలా చూస్తామన్నారు. జేబీ మెడికల్ ఆసుపత్రి హాస్టల్‌ను నిర్మించి ఇస్తామన్నారు. ఈ రోజు తన వృత్తి జీవితంలో అత్యంత విషాదకరమైన రోజని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా విమానం ఏ-171 అహ్మదాబాద్‌లో కూలిపోయిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు ప్రమాదంలో దాదాపు 186 మంది వరకు చనిపోగా మృతదేహాలను రికవరీ చేశారు. అయితే, ఘోర ప్రమాదం నుంచి ఓ వ్యక్తి ప్రాణాలతో బయటపడ్డాడు. 230 మంది ప్రయాణికులు, 12 మంది సిబ్బందితో ఉన్న ఎయిర్ ఇండియా విమానం గురువారం మధ్యాహ్నం టేకాఫ్ కాగా.. రెండు నిమిషాల్లోనే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై కేవలం రెండు సె లోని ఒక మెడికల్ కాలేజీ హాస్టల్ పై టేకాఫ్ అయిన కొన్ని సెకన్లకే కూలిపోయింది. ప్రమాదంలో మిగతా ఎవరూ ప్రాణాలు బయటపడేందుకు అవకాశం లేదని అధికార వర్గాలు తెలిపాయి.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## వర్షాకాలంలో బొప్పాయి పండ్లను తప్పనిసరిగా తినాల్సిందే..

బొప్పాయి పండ్లు మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటాయి. కానీ బొప్పాయి పండ్లను మనం వర్షాకాలంలో ఎక్కువగా తినాల్సి ఉంటుంది. బొప్పాయి పండ్లను తినడం వల్ల అనేక పోషకాలు లభిస్తాయి. వర్షాకాలంలో ఈ పండ్లను తినాలా, వద్దా అని చాలా మంది సందేహిస్తుంటారు. కానీ ఈ పండ్లను ఈ సీజన్‌లోనే కచ్చితంగా తినాలని వైద్యులు సూచిస్తున్నారు. బొప్పాయి పండ్లలో అనేక ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. బొప్పాయి పండ్లలో పపైన్, కైమో పపైన్ అనే ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి జీర్ణ రసాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. మనం తిన్న ఆహారంలో ఉండే ప్రోటీన్లు, కొవ్వులను జీర్ణం చేయడంలో ఇవి సహాయం చేస్తాయి. వర్షాకాలంలో మన జీర్ణ వ్యవస్థ పనితీరు మందగిస్తుంది. కానీ బొప్పాయి పండ్లను తింటే జీర్ణ వ్యవస్థను యాక్టివ్‌గా ఉండేలా చేయవచ్చు. దీంతో ఆహారం సులభంగా జీర్ణం అవడమే కాదు, గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గుతాయి. ఇన్ఫెక్షన్లకు చెక్..వర్షాకాలంలో ఫుడ్ పాయిజనింగ్ జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కానీ బొప్పాయి పండును తింటే ఫుడ్ పాయిజనింగ్‌ను నివారిస్తుంది. ఇందుకు కారణం అయ్యే బ్యాక్టీరియా, ఇతర క్రిములను నాశనం చేసే గుణాలు బొప్పాయి పండ్లలో ఉంటాయి. ఈ పండ్లను తింటే విరేచనాలు తగ్గుతాయి. పొట్టలో ఉండే నులి పురుగులు సైతం నశిస్తాయి. మలబద్ధకం ఉన్నవారు బొప్పాయి పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. విరేచనం సాఫీగా అవుతుంది. పేగుల్లో ఉండే మలం పూర్తిగా బయటకు వస్తుంది. బొప్పాయి పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. విటమిన్ ఎ, విటమిన్ ఇ, ఫ్లేవనాయిడ్స్ తదితర యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఈ పండులో అధికంగా ఉంటాయి. ఇవి వర్షాకాలంలో సహజంగానే మనకు వచ్చే ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో సహాయం చేస్తాయి. ఈ సీజన్‌లో వచ్చే ఫ్లూ, దగ్గు, జలుబు వంటి ఇన్‌ఫెక్షన్లను తగ్గేలా చేస్తాయి. ఈ పండులోని విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు రోగ నిరోధక శక్తిని పెంచి వ్యాధులను తగ్గేలా చేస్తాయి. కనుక ఈ సీజన్‌లో బొప్పాయి పండ్లను విడిచిపెట్టకుండా తినాలని వైద్యులు సూచిస్తున్నారు.

నొప్పులు, వాపులకు..బొప్పాయి పండ్లను తినడం వల్ల శరీరంలోని వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఈ పండ్లలో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. ఆర్థరైటిస్ నొప్పులు ఉన్నవారికి బొప్పాయి పండ్లు ఎంతగానో మేలు చేస్తాయి. బొప్పాయి పండ్లలో ఉండే విటమిన్లు ఎ, సి, ఇ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయం చేస్తాయి. వర్షాకాలం కారణంగా గాలిలో తేమ అధికంగా ఉంటుంది. దీంతో చర్మం డల్‌గా మారుతుంది. కొందరికి దురదలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు బొప్పాయి పండ్లను తింటుండాలి. లేదా వీటిని గుజ్జుగా చేసి ఫేస్ ప్యాక్‌లా కూడా ఉపయోగించవచ్చు. బొప్పాయి పండు ఫేస్ ప్యాక్‌ను వాడితే ముఖం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. మొటిమలు, మచ్చలు సైతం పోతాయి. బరువు తగ్గేందుకు..వర్షాకాలంలో తలెత్తే విరేచనాల సమస్య వంటి వాటి కారణంగా కొందరికి శరీరంలో ద్రవాలు త్వరగా బయటకు పోతాయి. అలాంటి వారు బొప్పాయి పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. ఈ పండ్లలో ఉండే ఎంజైమ్‌లు జీవక్రియలను సరిగ్గా నిర్వహించడంలో సహాయం చేస్తాయి. దీంతో క్యాలరీలు సులభంగా ఖర్చవుతాయి. బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనే డైట్‌లో ఉన్నవారు బొప్పాయి పండ్లను రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది.



ఈ పండ్లలో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. కళ్లను రక్షిస్తుంది. వయస్సు మీద పడడం వల్ల వచ్చే శుక్లాల సమస్య రాకుండా చూస్తుంది. బొప్పాయి పండ్ల గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల షుగర్ ఉన్నవారు ఈ పండ్లను తిన్నా షుగర్ లెవల్స్ పెరగవు. పైగా ఈ పండ్లలో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు షుగర్‌ను తగ్గించేందుకు సహాయం చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారు ఈ పండ్లను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఇలా బొప్పాయి పండ్లను వర్షాకాలంలో ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.



## రుచికే కాదు.. ఆరోగ్యానికీ రోజ్‌మేరీ!

విదేశాల నుంచి దిగుమతైన ఆహార పదార్థాల్లో ఒకటి రోజ్‌మేరీ. పాశ్చాత్య వంటలకు మరింత రుచిని జోడించేందుకు దీనిని జతచేస్తారు. అయితే రుచికి మాత్రమే కాకుండా అనేక ఆరోగ్య ప్రయోజనాలకు రోజ్‌మేరీ ప్రసిద్ధి చెందింది. ఇది మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా రోగనిరోధక శక్తి పెంచడంలోనూ సాయపడుతుంది. రోజ్‌మేరీ వల్ల మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి.

రోజ్‌మేరీ మెదడు ఆరోగ్యాన్ని పెంపొందించడంలో గణనీయమైన పాత్ర పోషిస్తుందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. విద్యార్థుల్లో ఏకాగ్రత పెంచడానికి, వృద్ధుల్లో అల్జీమర్స్ ప్రభావాన్ని తగ్గించడానికి రోజ్‌మేరీ ఉపయోగపడుతుంది. రోజ్‌మేరీ మెదడుకు రక్త ప్రవాహాన్ని పెంచుతుంది, దీనివల్ల మెదడుకు ఎక్కువ ఆక్సిజన్, పోషకాలు అందుతాయి. తద్వారా మానసిక స్పష్టత మెరుగుపడుతుంది. రోజ్‌మేరీ ఒత్తిడి, ఆందోళనను తగ్గించి, మంచి నిద్రను ప్రోత్సహిస్తుంది. ఒత్తిడి తగ్గడం వల్ల జ్ఞాపకశక్తి, ఆలోచన స్పష్టత మెరుగుపడతాయి. రోజ్‌మేరీలోని 1, 8-సినియోల్ అనే సమ్మేళనం ఎసిటైల్‌కోలిన్ విచ్ఛిన్నం కాకుండా నిరోధిస్తుంది. ఇది జ్ఞాపకశక్తి, ఏకాగ్రత సామర్థ్యాన్ని పెంచుతుంది. రోజ్‌మేరీలోని యాంటి ఆక్సిడెంట్లు ఆక్సిడేటివ్ ఒత్తిడి నుండి మెదడు కణాలను రక్షిస్తాయి. ఈ యాంటి ఆక్సిడెంట్, యాంటి ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు మెదడు కణాల పనితీరును మెరుగుపరుస్తాయట. రోజ్‌మేరీ ఆకుల వాసనే ఉల్లాసాన్నీ ఉత్సాహాన్నీ అందిస్తుంది. ఉద్వేగాలు నియంత్రణలో ఉంటాయి. మనసు ప్రశాంతంగా ఉంటుంది. నాలుగైదు నిమిషాలు ఈ వాసన పీల్చడం వల్ల ఏకాగ్రత పెరుగుతుంది. అంతేకాదు, రోజ్‌మేరీ ఆకులను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల జీర్ణక్రియలు సాఫీగా సాగుతాయి. కడుపుబ్బరం, ఊబకాయం తగ్గుతాయి. రోజ్‌మేరీ ఆకుల్లో సి-విటమిన్ గణనీయంగా లభిస్తుంది. దానివల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. నోటిపూత రాదు. రక్తపోటు అదుపులో ఉంటుంది. గుండెజబ్బులు వచ్చే అవకాశం తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు.

## రాగంపేట అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమం



చొప్పదండి/ కరీంనగర్,జూన్ 16 (అక్షరం న్యూస్ )
చొప్పదండి మండలం రాగంపేట గ్రామం లోని అంగన్వాడి కేంద్రం నందు ఎనిమిది మంది పిల్లలకు అక్షరాభ్యాసం పెట్టించారు. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ శశి కుమార్, పురోహితులు శ్రీనివాసచార్యులు, ప్రధానోపాధ్యాయులు రవీందర్,సరోజ, నజీమా,ఎల్లమ్మ లు పాల్గొన్నారు. అంగన్వాడి స్కూలు,ప్రైవేట్ స్కూల్ గురించి, వాటి వ్యత్యాసం గురించి చెప్పారు. ఆరోగ్యము మహాభాగ్యమని,విద్యార్థుల తల్లిదండ్రులకు హాజరైన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. తల్లులు జ్యోతి,అనిత, శారద,కనకమ్మ, స్వప్న, అక్షర కేతా,లత సరిత, సరోజ, లచ్చమ్మ ఓదమ్మా, ఐశ్వర్యలు పాల్గొన్నారు

## క్లినికల్ శిక్షణ కొరకు జూన్ 28లోగా దరఖాస్తు చేసుకోవాలి..

**జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు**

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 16 (అక్షరంన్యూస్)
ఇంటర్మీడియట్ ఎం.ఎల్.టి. ఒకేషనల్ కోర్సులో మార్చి 2020 నుండి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు ఒక సంవత్సరం క్లినికల్ శిక్షణ ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి, తిరుమలాయపాలెం, మధిర, వైరా ఏరియా ఆసుపత్రులలో అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకోని, ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె. రవి బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు తమ బయోడేటా ఫారంతో పాటు పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామ కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జత పరిచి, కలెక్టర్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో జూన్ 28 లోగా అందజేయాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## చొప్పదండి రైతు వేదికలో జరిగిన రైతు నేస్తం కార్యక్రమం



చొప్పదండి/ కరీంనగర్, జూన్ 16 (అక్షరం న్యూస్)
చొప్పదండి నియోజకవర్గ కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హాజరు అయినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదారాబాద్ కేంద్రంగా రాష్ట్రంలోని 1600 రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి రైతాంగానికి వానకాలం సీజన్ సంబంధించి రైతు భరోసా నిధులను వారి ఖాతాల్లో జమచేసే కార్యక్రమం ప్రారంభించిన సందర్భంలో మరొక్కమారు కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని మరొక్కమారు నిరూపణ అయిందన్నారు.
రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతును రాజు చేసే ప్రయత్నంలో భాగంగా అన్నిరకాలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 5 వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో వీక్షిస్తున్న పలు శాఖల అధికారులు, రైతులు, రాజకీయ పార్టీ నాయకులు.





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్/16 తల్లాడ ( అక్షరంన్యూస్)
తల్లాడ మండలం తల్లాడ, మల్లవరం కుర్మవల్లి గ్రామంలోని రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమం 1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అ న ు స ం ధ ా న ం ప్రారంభోత్సవ కార్యక్రమం లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ప్రసంగాన్ని వింటున్న మల్లవరం గ్రామ రైతులు సోదరులు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీవో రాజేంద్ర ప్రసాద్ గౌడ్ , తల్లాడ మండల తాసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో సురేష్,వ్యవసాయ శాఖ మండల అధికారి ఎండి తాజుద్దీన్, మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణారావు,తల్లాడ మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కటికి కిరణ్ కుమార్, ఎర్రి నరసింహారావు ఎర్రి, అయినాల రామలింగేశ్వరరావు, రైతు సోదరులు ఈ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి...





- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ట్విట్టర్, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను కూడా సత్వరమే పరిష్కరించాలి..
- ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్.

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్16 (అక్షరంన్యూస్)
ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి అర్జీలను స్వీకరించారు.
లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తుల పరిష్కారానికి కృషి చేయాలని, నిబంధనల ప్రకారం మనం ఏదైనా దరఖాస్తు పరిష్కారం చేయలేని సమయంలో కారణాలు తెలియజేస్తూ స్పష్టమైన సమాధానం ఇవ్వాలని అన్నారు. ప్రజావాణి దరఖాస్తులను జిల్లా అధికారులు పక్కాగా ట్రాక్ చేయాలని, మండలాల పరిధి నుంచి వచ్చే సమాధానాలు ఎలా ఉంటున్నాయో క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారం కావాలని అన్నారు. ట్విట్టర్, సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే ఫిర్యాదులను కూడా సత్వరమే పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి దరఖాస్తులను ఆన్ లైన్ చేస్తూ ట్రాక్ చేయాలని, ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని, అత్యవసర పరిస్థితుల్లో రాలేని పక్షంలో ముందస్తు అనుమతి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి సోమవారం నాడు ప్రజావాణి తర్వాత వివిధ శాఖల అధికారులు సమన్వయంతో సమస్యలు త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో చాలా మంచి స్టాఫ్ ఉందని, భవిష్యత్తులో మంచి పని తీరు కొనసాగించాలని అన్నారు. వేంసూర్ మండలం బీరపల్లి గ్రామ ప్రజలు తమ గ్రామంలో ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం జరుగుతుందని, వాటిని వెంటనే నిలిపివేసి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వేంసూరు మండలం తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకొని రిపోర్ట్ సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నగరం శ్రీరామ్ హిల్స్ ప్రాంతానికి చెందిన వనమా ఉషారాణి ధంసలాపురం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 194 లో 2 ఎకరాల వ్యవసాయ భూమి 2008 లో రిజిస్ట్రేషన్ చేసుకున్నానని, ఆ భూమిని ఇతరులు ఆక్రమించారని, భూ భారతి చట్టం ప్రకారం ఆ పట్టా పాస్ పుస్తకం రద్దు చేసి తన పేరున పట్టా పాస్ పుస్తకం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు నిబంధనల ప్రకారం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.
ఖమ్మం నగరం బొక్కల గడ్డ 47వ డివిజన్ కు చెందిన చాట్ల సునీత తాను 15 సంవత్సరాలుగా కిరాయి ఇండ్లలో ఉంటున్నానని తనకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.
వేంసూర్ మండలం కందుకూరు గ్రామానికి చెందిన ప్రొద్దుటూరు నాగేశ్వర రావు తమ పంట పొలాలకు రామన్న చెరువు అలుగు నీటినీ మళ్ళింపు చేసి నష్టం చేస్తున్నారని, నష్టం కలిగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# పేదల సొంతింటి ఆకాంక్ష నెరవేర్చేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- పెండింగ్ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల
- ఎంపిక ఏడు రోజుల్లో పూర్తి..
- ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో బఫర్ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల వివరాలు సేకరణ..
- డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పారదర్శకంగా కేటాయించాలి..
- ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై సమీక్షించిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 16 (అక్షరంన్యూస్)
పేదల సొంతింటి ఆకాంక్ష నెరవేర్చేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై అసెంబ్లీ నియోజకవర్గ ప్రత్యేక అధికారులతో సమీక్షించారు.
ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి స్థాయిలో మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి మండలం, గ్రామానికి మొదటి విడతలో కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల సంఖ్య ప్రకారం, లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.
ఇందిరమ్మ కమిటీలను ఫాలో అప్ అవుతూ, బఫర్ సంఖ్యతో కలిపి లబ్దిదారుల జాబితా తెప్పించుకోవాలని అన్నారు. ఇందిరమ్మ కమిటీల నుంచి వచ్చిన జాబితాను మరోసారి ధృవీకరణ చేసి ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. పెండింగ్ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక, ప్రోసిడింగ్స్ పంపిణీ ప్రక్రియ వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.
ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మంత్రుల ఆదేశాల మేరకు 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల ఎంపికతో పాటు లబ్ధిదారుల వివరాలు సేకరించి బఫర్ జాబితా రూపొందించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో లబ్ధిదారులకు పంపిణీ చేయకుండా పూర్తి చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల రిపోర్ట్ అందించాలని అన్నారు. ఎంపిక చేసిన లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కంప్యూటర్ సిస్టం ర్యాండమైజేషన్ ద్వారా కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు. అర్హులైన నిరుపేదలకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు చేరాలని, గతంలో లబ్దిదారులను కేటాయించని వాటికి ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ కమిటీ నుంచి లిస్ట్ తీసుకుని అధికారులు వెరిఫై చేసి లబ్దిదారుల ఎంపిక చేయాలని అన్నారు. జిల్లాలో పెండింగ్ ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ త్వరగా పూర్తి చేయాలని అన్నారు.
ఖమ్మం జిల్లాలో నిర్మాణం పురోగతిలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పూర్తి చేసేందుకు అవసరమైన నిధుల ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, వీటిని సొంత భూమి లేని నిరుపేదలకు కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల క్రింద నిధులు మంజూరు చేసి పూర్తి చేసేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు.
సమీక్ష లో లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూలి పైలెట్ గ్రామాలలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటివరకు 500 పైగా గ్రౌండ్ చేయడం జరిగిందని అన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో దీక్షా రైనా, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఆర్డీఓ లు జి. నరసింహరావు, ఎల్. రాజేందర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లాభసాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి...

- సీఎం రేవంత్ రెడ్డి
- సంవత్సరంన్నర కాలంలో రైతుల సంక్షేమానికి 70 వేల కోట్ల వ్యయం..
- నేటి నుండి 9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ..
- రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి నేలకొండపల్లి రైతు వేదిక నుంచి హాజరైన జిల్లా కలెక్టర్..



ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ జూన్ 16( అక్షరంన్యూస్)

లాభసాటి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.సోమవారం రైతులతో సీఎం రేవంత్ ముఖాముఖి కార్యక్రమానికి నేలకొండపల్లి రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి హాజరయ్యారు.ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుంచి సీఎం రేవంత్ రెడ్డి 1034 రైతు వేదికల్లో నూతనంగా రైతు నేస్తం కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, ఇతర మంత్రులు, సీఎస్ కె. రామకృష్ణా రావు లతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా లిసీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ,లి రైతుల ఆశీర్వాదం లేకపోతే ప్రజా ప్రతినిధిగా రాణించలేమని, గ్రామ వార్డు సభ్యుల నుంచి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరికి రైతు చల్లని చూపులు అవసరమని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రాన్ని విధ్వంసం చేసి మనకు అప్పగించారని, మనం అధికారంలో వచ్చే సమయానికి





ఉద్యోగాలు అందించామని, సివిల్ సర్వీసెస్ చదువుకునే పిల్లలకు 2 లక్షల రూపాయల సహాయం అందించామని అన్నారు. రైతులకు అవసరమైన వ్యవసాయ పనిముట్లు సబ్సిడీతో అందించేందుకు చర్యలు తీసుకోవాలని, లాభసాటి వ్యవసాయం సాధన దిశగా కృషి చేయాలని అన్నారు. రైతులకు సాంకేతికత బదిలీ చేయాల్సిన అవసరం ఉందని, ఏఐ ద్వారా ఎక్కడ సమస్య ఉందో తెలిస్తే అక్కడే ఎరువులు చల్లితే మనకు ఖర్చు తప్పుతుందని, భూ సారం పెరుగుతుందని అన్నారు.

రైతులకు ఉచిత విద్యుత్ కోసం ప్రభుత్వం 17 వేల కోట్ల రూపాయల చెల్లించిందని, మనం సోలార్ కు మారితే ఈ డబ్బులు ఆదా చేసుకోవచ్చని, మహిళలకు నెలకు రెండు నుంచి మూడు వేల రూపాయల వరకు అదనంగా ఆదాయం కూడా లభిస్తుందని అన్నారు. సోలార్ పంప్ సెట్ వల్ల ప్రయోజనం, లాభసాటి పంటల సాగుపై సీనియర్ రైతులతో రైతు వేదిక లలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు జరపాలని అన్నారు. పంట మార్పిడి వ్యవస్థ తప్పనిసరిగా రావాలని, జొన్న రొట్టె తింటే మన ఆరోగ్యం బాగుంటుందని అన్నారు.

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూలి రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ఇందిరమ్మ ప్రభుత్వం 21 వేల కోట్ల రుణ మాఫీ, 13 వేల 88 కోట్ల రైతు భరోసా, క్వింటాకు సన్న బియ్యం 500 బోనస్ క్రింద 1119 కోట్లు, రైతు భీమా క్రింద 2181 కోట్ల రూపాయలు, 200 కోట్లకు పైగా పంట నష్ట పరిహారం, 16 వేల 691 కోట్లతో ఉచిత విద్యుత్ సరఫరా, 11 వేల కోట్లతో సాగు నీటి ప్రాజెక్టుల కింద మొత్తం 70 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు.రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి ఒకటిన్నర సంవత్సర కాలంలో రైతు సంక్షేమానికి 70 వేల కోట్లు రూపాయలు ఖర్చు చేసిన ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మాత్రమేనని అన్నారు. 10 నెలల కాలంలో 21 వేల కోట్ల రుణమాఫీ మన ప్రభుత్వం చేసిందని అన్నారు.గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రైతు బంధు బకాయిలు 7 వేల 625 కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు. దేశంలో అత్యధికంగా వరి పంట సాగు చేస్తున్నది తెలంగాణ రైతు అని అన్నారు. దేశం మొత్తం తెలంగాణ రాష్ట్ర పాలన కావాలని నేడు కోరుకుంటుందని అన్నారు.

ఉచిత విద్యుత్తు, నీటి పారుదల ప్రాజెక్టు, రుణమాఫీ వంటి అనేక రైతు సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ పార్టీ బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వినూత్నంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కృష్ణ, గోదావరి నదులలో రైతులకు అన్యాయం జరిగిందంటే కారణం గత పాలకులదని మంత్రి విమర్శించారు. సీఎస్ కె. రామకృష్ణా రావు మాట్లాడుతూలి దేశంలో ప్రగతి శీల రైతులు ఉన్న రాష్ట్రం తెలంగాణ అని, మన రైతులు సంపన్నులు కావాలనే ఉద్దేశంతో తెలంగాణ రైజింగ్ 2047 లో భాగంగా రైతుల ఆదాయం పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. సాంకేతికతను వినియోగిస్తూ దాదాపు 6 లక్షల మంది రైతులు నేటి కార్యక్రమంలో పాల్గొంటున్నారని అన్నారు. నేలకొండపల్లి రైతు వేదిక నుంచి రైతు ఎం. రామకృష్ణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఇంటరాక్ట్ అయ్యారు.లి రైతు నేస్తం కార్యక్రమం లో జరిగిన 57 ఎపిసోడ్స్ మిస్ కాకుండా హాజరయ్యానని అన్నారు. వ్యవసాయ శాఖ అనుబంధ రంగాల శాస్త్రవేత్తల ద్వారా అందించే విజ్ఞానం రైతులకు చాలా ఉపయోగపడుతుందని అన్నారు. వ్యవసాయ విస్తరణ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రంలో బాగుందని తమిళనాడు బృందం కూడా వచ్చి స్టడీ చేసి వెళ్లిందని అన్నారు. ముఖ్యమంత్రి స్పందిస్తూ రాష్ట్రంలో ముఖ్యమైన రెవెన్యూ, ఆర్థిక, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు ఖమ్మం జిల్లాలో ఉన్నారని, రైతులు మంచి లాభసాటి పంటలు పండించాలని తెలిపారు.

అనంతరం ముఖ్యమంత్రి రైతు భరోసా నిధులను రైతు ఖాతాలలో బదిలీ చేసే కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.వీడియో సమావేశం అనంతరం రైతు వేదికలో హాజరైన రైతులతో లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి రాష్ట్రంలో ఖమ్మం జిల్లా రైతులు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. సీఎం సూచనల మేరకు ప్రభుత్వం అందించే రైతు భరోసా పెట్టుబడి డబ్బులతో రైతులు అన్ని రకాల పంటలు సాగు చేయాలని అన్నారు. ఆదర్శ రైతులచే రైతు వేదికలలో వారి అనుభవాలు పంచుకునే విధంగా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, మండల వ్యవసాయ అధికారిణి రాధ, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



రైతుల ధాన్యం కొనలేని పరిస్థితి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించని దుస్థితిలో రాష్ట్రం ఉండేదని, గత పాలకులు వరి వేస్తే ఉరి అనే స్థితి తీసుకొని వచ్చారని అన్నారు. నేడు ప్రజా ప్రభుత్వంలో చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నదని, సన్న రకం ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. పేదలకు సన్న బియ్యం రేషన్ ద్వారా పంపిణి చేస్తున్నామని తెలిపారు. గత పాలకుల హయాంలో పెండింగ్ పెట్టిన బకాయిలను మెల్ల మెల్లగా చెల్లిస్తున్నామని అన్నారు. ఒక్కొక్క వ్యవస్థను ప్రభుత్వం బాగు చేస్తుందని అన్నారు. 9 రోజులలో రైతులకు 9 వేల కోట్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని, 70 లక్షల 11 వేల 984 మంది రైతులకు డబ్బులు బదిలీ చేస్తామని అన్నారు.

రైతుల చేతిలో డబ్బులు ఉంటే పెట్టుబడి కోసం అప్పు చేయాల్సిన దుస్థితి రాదని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, ఉచిత విద్యుత్తు, రైతు భీమా, పరిహారం, బోనస్ కలిపి మొత్తం 18 నెలల్లో లక్షా 1 వేయి 728 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు.

గత పాలకులు చేసిన రుణమాఫీ, మనం చేసిన రుణమాఫీపై గ్రామాలలో చర్చ పెట్టాలని అన్నారు. గతంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదని , మనం 8 వేలకు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 48 గంటల్లో రైతులకు ఖాతాలో పంట డబ్బులు జమ అయ్యేలా చూశామని అన్నారు. దోపిడిదారులకు ధరణి చుట్టం ఐతే, భూ భారతి ద్వారా భూ సమస్యల పరిష్కారం చేస్తున్నామని అన్నారు.ప్రజల చావుల మీద అధికారం రావాలని ప్రతిపక్షాలు కుటిల ఆలోచనలు చేస్తున్నా యని అన్నారు. గతంలో ఎప్పుడైనా సీఎం ఫాం హౌస్ దాటి వచ్చారా అని అన్నారు. రాష్ట్రంలో సామాజిక న్యాయం సాధించామని, గతంలో దళితుల నుంచి ఒక మంత్రి ఉంటే తమ ప్రభుత్వ హయాంలో స్పీకర్ తో కలిసి 5 దళిత సామాజిక వర్గ సభ్యులు ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు.

ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలో 60 వేల ప్రభుత్వ

కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు పూర్తి స్థాయిలో రైతు భరోసా డబ్బులను జమ చేసే కార్యక్రమం రైతుల సమక్షంలో నేడు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. 9 రోజుల వ్యవధిలో రైతుల ఖాతాలో డబ్బులు జమ అవుతాయని అన్నారు. రైతు కూలీలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద 12 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు.వ్యవసాయ శాఖ






## కన్నుల పండుగగా ఇందిరమ్మ ఇండ్ల ముగ్గులు పోసే కార్యక్రమం..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 16 /తల్లాడ (అక్షరంన్యూస్)

గతంలో ఇందిరమ్మ ఇల్లులు నిర్మించింది కాంగ్రెస్ ప్రభుత్వమే నేడు పేదవాడి సొంతింటి ఆత్మగౌరవ ప్రతీక నిలబెట్టేది కాంగ్రెస్ ప్రభుత్వమే. ఇల్లు రానివారు ఎవరూ ఆ ధైర్య పడొద్దు విడుతలవారీగా ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి ఆదుకుంటుంది. తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామంలో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , గొల్లగూడెం గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు

వారి యొక్క కాలి స్థలాలలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించి ముగ్గులు వేయించడం జరిగింది.ఈ సందర్భంగా కాపా సుధాకర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు గృహం నిర్మించుకునే ముందు ఏ విధంగా నిర్మించుకోవాలో ఇందిరమ్మ ఇల్లు యొక్క నమూనా విధి విధానాలు తెలియజేసి ఏ విధంగా నిర్మించుకోవాలో వారికి నాణ్యత పరమైన ముఖ్యమైన విషయాలను తెలియజేసి త్వర త్వరగా గృహాలు నిర్మించుకోవాలని పలు సూచనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల హౌసింగ్ ఆఫీసర్ ఆస్మా గారు, దుండేటి కృష్ణారెడ్డి, ఇసినేపల్లి వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, గుండ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి సదస్సులో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 16 తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం గొల్లగూడెం గ్రామంలో భూభారతీ సదస్సులో పాల్గొన్న తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ . అనంతరం రైతులను ఉద్దేశించి కాపా సుధాకర్ మాట్లాడుతూ దేశ చరిత్రలో అరుదైన చట్టం భూభారతి.రైతుల భూములు సర్వే చేయించి సంపూర్ణంగా సరిహద్దులు గుర్తించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయడమే ఈ చట్టం లక్ష్యం. టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి చట్టం రైతుల హక్కులను కాల రాసింది. అసలు రైతును ఆగం చేసింది. టిఆర్ఎస్ నాయకులు వాళ్లకు కావాల్సిన వ్యక్తులకు భూములు కట్టబెట్టి తిరిగి సవరణ చేసే అవకాశం లేకుండా ధరణి చట్టాన్ని తీసుకువచ్చారు. పది ఎకరాల భూమి ఉంటే 17 ఎకరాలకు పాస్ బుక్కులు ఇచ్చారు.

ఎన్నికల ముందు చెప్పినట్టుగా ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో వేసాం భూ సంస్కరణ ల చట్టంలో భాగంగా రాష్ట్రంలో 26 లక్షల ఎకరాల భూమిని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంచింది. దానిని బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి చట్టంలోని పార్ట్ బి లో పెట్టింది.. ఎటువంటి విచారణ చేయలేదు. తిరిగి ఆ అసైన్డ్ భూములన్నిటిని విచారించి అర్హులైన హక్కుదారులందరికీ భూ పట్టాలు ఇచ్చి వారి భూమిలో కూర్చోబెడతాం.భూమిలేని పేదలకు సాగుభూమి, ఇళ్ల స్థలాలు ఇచ్చే ఎమ్మెల్యేల ఆధ్వర్యంలోని అసైన్డ్ కమిటీలను భూభారతి చట్టంతో తిరిగి ప్రారంభిస్తున్నాం. ప్రతి సంవత్సరం రెవెన్యూ సదస్సులు నిర్వహించి. గ్రామసభలో ఎవరు భూములు అమ్మారు.. భూ రికార్డుల్లో జరిగిన మార్పులను గ్రామ సభ ద్వారా వివరించే అవకాశాన్ని భూభారతి చట్టం కల్పిస్తుంది.భూభారతి చట్టం ప్రజలు సాధించిన విజయం, రైతులు భూమికి ఉన్న న్యాయబద్ధమైన హక్కులను కొలిచి అప్పగిస్తాం. అందువలన ఈ చట్టం అవగాహన గురించి తెలుసుకోవటానికి గొల్లగూడెం గ్రామం అంతా కదిలి వచ్చింది. దీనిని బట్టి అర్థమవుతుంది. ఈ చట్టం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి గొప్ప కీర్తి రాబోతుందని. భూభారతి చట్టం మన అందరిదీ అవగాహన చేసుకోవాలి. పది మందికి వివరించాలి వారికి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల రెవిన్యూ అధికారులు గొల్లగూడెం రైతు సోదరులు ఈ రెవిన్యూ సదస్సులో పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుంది ..

**వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్**





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 16 /వైరా (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు.ఖమ్మం జిల్లా వైరా వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మిర్చి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు వైరా వ్యవసాయ మార్కెట్ యార్డులో మిర్చి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు వినియోగించుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్ర రాజశేఖర్ నూతి సత్యనారాయణ కట్ల రంగారావు జిల్లా వ్యవసాయ మార్కెట్ జీఎం అబ్దుల్ ఆలిం మార్కెటింగ్ శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## వేదికలో వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ప్రారంభోత్సవంలో పాల్గొన్న పలు శాఖల అధికారులు, రైతులు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 16/ వైరా (అక్షరంన్యూస్)

1031 రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ప్రారంభోత్సము కార్యక్రమన్ని ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించారు. వైరా మండలంలో ఖానాపురం, కొండాకొడిమ, వైరా రైతువేదికలలో ఈ కార్యక్రమం నిర్వహించటం జరిగింది. కొండాకొడిమ, వైరా రైతువేదికలలో మన వైరా మండలానికి కొత్తగా వీడియో కాన్ఫరెన్స్ లు రావటం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు రైతుల శ్రేయస్సు కొరకు ఈ వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం చేయటం జరిగింది.అదే విధంగా డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రైతుల కొరకు అధిక నిధులు తెలంగాణ ప్రభుత్వం కేటాయిస్తుందని జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అందరు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొనటం జరిగింది. వైరా తహసీల్దార్ శ్రీనివాస్, వైరా ఎంపీడీఓ సరస్వతి , వైరా వ్యవసాయ అధికారి మాయన్ మంజూఖాన్ , వ్యవసాయ విస్తరణ అధికారులు సపవత్ సైదులు, పరిటాల వెంకట నర్సయ్య, మెడ రాజేష్, ఆలూరి వాసంతి, వెంపటి కీర్తి,పంచాయితీ సెక్రెటరీ వెంకట రమణ, రవీందర్ రైతులు షైక్ లాల్ మహ్మద్ , షైక్ మౌలాలి, వీరపనేని కిషోర్ , నర్వనేని అశోక్ , కొల్లి శ్రీనివాసరావు . రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 5 కిలోల గంజాయి పట్టివేత.. ముగ్గురు అరెస్టు



కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 16 (అక్షరం న్యూస్)

గంజాయి తరలిస్తున్న ముగ్గురు నిందితులను పట్టుకుని అరెస్ట్ చేసినట్లు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ సిఐ సదన్ కుమార్ తెలిపారు.సోమవారం తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను సిఐ వెల్లడించారు.ఆదివారం సాయంత్రం మండలంలోని కొత్తపల్లి ఎక్స్ రోడ్ వద్ద పోలీసులు నిర్వహించిన వాహనాల తనిఖీల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం నాగయ్యపల్లికి చెందిన గొంటి నగేష్ (19),కోనరావుపేట మండలం మట్టిమల్లకు చెందిన చెప్యాల సాత్విక్ (19), వేములవాడ అర్బన్ కాలనికి చెందిన కుత్తడి భరత్(19) అనే ముగ్గురు గంజాయికి అలవాటు పడి గంజాయి అమ్ముతూ డబ్బు సంపాదించాలని దురుద్దేశంతో ఓ ద్విచక్ర వాహనంపై నాలుగు రోజుల క్రితం ఒడిస్సా వెళ్ళి గంజాయి కొనుక్కుని తిరిగి వస్తున్న క్రమంలో కొత్తపల్లి ఎక్స్ రోడ్ వద్ద పట్టుకుని నిందితుల నుండి 5కేజిల గంజాయి,కెడిఎం ద్విచక్ర వాహనం,ఒక చరవాణిని స్వాధీనం చేసుకుని ముగ్గురినీ అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు సిఐ సదన్ కుమార్ తెలిపారు.

# అక్టోబర్ 5న భారత్, పాకిస్తాన్ మ్యాచ్

**మహిళల వన్డే వరల్డ్ కప్ 2025 షెడ్యూల్ విడుదల**



మహిళల క్రికెట్ వన్డే ప్రపంచ కప్ 2025 షెడ్యూల్ వచ్చేసింది. ఆపరేషన్ సిందూర్ తరువాత భారత్, పాక్ తొలిసారిగా తలపడనున్నాయి. కొలంబో వేదికగా భారత్, పాకిస్తాన్ మ్యాచ్ షెడ్యూల్ చేశారు. సెప్టెంబర్ 30 నుండి నవంబర్ 2 వరకు భారతదేశం, శ్రీలంక వేదికలలో మహిళల వన్డే వరల్డ్ కప్ జరగనుంది. 8 జట్లు పాల్గొనే ఈ టోర్నమెంట్ లో మొత్తం 31 మ్యాచ్‌లు ఆడతారు. వన్డే వరల్డ్ కప్ పూర్తి షెడ్యూల్ వివరాలు వెల్లడించారు. భారత్-పాకిస్తాన్ మధ్య జరిగే మ్యాచ్ ఎప్పుడు జరుగుతుందో పూర్తి వివరాలు ఇక్కడ అందిస్తున్నాం. ప్రతి మ్యాచ్ వేదిక మరియు సమయం వివరాలు ఇక్కడ ఉన్నాయి.మహిళల వన్డే ప్రపంచ కప్ 2025 మొదటి మ్యాచ్ మంగళవారం, సెప్టెంబర్ 30న బెంగళూరులోని %వీ%. చిన్నస్వామి స్టేడియంలో జరగనుంది. తొలి మ్యాచ్‌లో ఆతిథ్య భారత్, శ్రీలంక జట్లు తలపడనున్నాయి. హైబ్రిడ్ మోడల్‌లో జరిగే ఈ ఐసీసీ మెగా టోర్నమెంట్‌లో పాకిస్తాన్ క్రికెట్ జట్టు తమ అన్ని మ్యాచ్‌లను కొలంబోలోని %=% ప్రేమదాస స్టేడియంలో ఆడేలా ప్లాన్ చేశారు నిర్వాహకులు. ప్రపంచ కప్‌లో ఆతిథ్య భారత జట్టుతో పాటు ఆస్ట్రేలియా, పాకిస్తాన్, దక్షిణాఫ్రికా, బంగ్లాదేశ్, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, శ్రీలంక జట్లు పాల్గొంటాయి. ఫార్మాట్ గురించి చెప్పాలంటే ఇది రౌండ్-రాబిన్ మెథడ్‌లో జరుగుతుంది. తర్వాత 2 సెమీ-ఫైనల్స్ ఉంటాయి. సెమీఫైనల్ విజేతలు ఫైనల్లో వరల్డ్ కప్ కోసం తలపడతారు.భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య మహిళల ప్రపంచ కప్ మ్యాచ్ అక్టోబర్ 5న జరగనుంది. శ్రీలంకలోని కొలంబోలోని %=%. ప్రేమదాస స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుంది.

ప్రపంచ కప్‌లో భారత జట్టు షెడ్యూల్

సెప్టెంబర్ 30: భారత్ - శ్రీలంక - బెంగళూరు - మధ్యాహ్నం 3 గంటలకు

అక్టోబర్ 5: భారత్ - పాకిస్తాన్ - కొలంబో - మధ్యాహ్నం 3 గంటలకు

అక్టోబర్ 9: భారత్ - దక్షిణాఫ్రికా - వైజాగ్ - మధ్యాహ్నం 3 గంటలకు

అక్టోబర్ 12: భారత్ - ఆస్ట్రేలియా - వైజాగ్ - మధ్యాహ్నం 3 గంటలకు

అక్టోబర్ 19: భారత్ - ఇంగ్లాండ్ - ఇండోర్ - మధ్యాహ్నం 3 గంటలకు

అక్టోబర్ 23: భారత్ - న్యూజిలాండ్ - గౌహతి - మధ్యాహ్నం 3 గంటలకు

అక్టోబర్ 26: భారత్ - బంగ్లాదేశ్ - బెంగళూరు - మధ్యాహ్నం 3 గంటలకు

పాకిస్తాన్ మహిళల క్రికెట్ జట్టు ప్రపంచ కప్ సెమీఫైనల్‌కు చేరితే అక్టోబర్ 29న జరిగే మొదటి సెమీఫైనల్ మ్యాచ్ కొలంబోలో జరుగుతుంది. సెమీస్ గెలిచి పాక్ ఫైనల్ కనుక చేరితే ఫైనల్ కూడా అక్కడే జరుగుతుంది. పాకిస్తాన్ సెమీఫైనల్‌కు చేరకపోతే మొదటి సెమీఫైనల్ గౌహతిలో, ఫైనల్ మ్యాచ్ బెంగళూరులో నిర్వహించేలా ప్లాన్ చేశారు.





## ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ 2025-26 విద్యా సంవత్సరం పరీక్షల క్యాలెండర్‌లను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ జూన్ 16 (అక్షరంన్యూస్)

ఖమ్మం : ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ 2025-26 విద్యా సంవత్సరంలో గాను ఒలింపియాడ్ పరీక్షల క్యాలెండర్ లను తెలంగాణ రెవెన్యూ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది . పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేకంగా ఒలంపియాడ్ సౌత్ ఇండియా డైరెక్టర్ అంతోటి రామకృష్ణని మరియు వారి బృందాన్ని అభినందించారు . ఈ సందర్భంగా సౌత్ ఇండియా డైరెక్టర్ అంతోటి రామకృష్ణ మాట్లాడుతూ ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ గత 2016 సంవత్సరం నుండి దేశవ్యాప్తంగా మరి ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో ఈ పోటీ పరీక్షలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . అదే విధంగా సహకరిస్తున్నటువంటి స్కూల్ యాజమాన్యాలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ దివ్య , డిస్టిక్ ఇంచార్జ్ శ్వేత తో పాటు పలువురు పాల్గొన్నారు .

## త్రీ టౌన్ ప్రాంతం నుండి 60 కుటుంబాలు బీజేపీలో చేరిక..





**ఖమ్మంలో పెరుగుతున్న బీజేపీ పార్టీ బలం...**

**జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు**



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ జూన్ 16 (అక్షరంన్యూస్)

ఖమ్మం : త్రీటౌన్ మండల అధ్యక్షురాలు దార్ల మల్లేశ్వరి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో 11 ఏళ్ల ప్రస్థానం సంకల్ప సభ కార్యక్రమం వెంకట సాయి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించడం జరిగింది .

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు పాల్గొని ఇతర పార్టీల నుండి

త్రీ టౌన్ ప్రాంతానికి చెందిన 60 కుటుంబాలను బీజేపీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు . వేముల వెంకటేష్ , వేముల ఇంద్రయ్య , వేముల కొండల్ , చల్లా విజయ్ , జ్యోతి , భూలక్ష్మి , శ్వేత , ఉప్పమ్మ నాయకత్వం లో కాషాయ కండువాలు ధరించారు . భాజపా పార్టీ నమ్మకంతో దేశానికి సేవ చేయాలనే భావంతో వారు బీజేపీ లోకి చేరడం విశేషం అన్నారు . ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశ అభివృద్ధి వేగంగా సాగుతోంది . ఆ విశ్వాసంతో ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారు . ఖమ్మం నగరంలోని ప్రజలు కూడా ఇప్పుడు బీజేపీ వైపు ఆకర్షితులవుతున్నారు . బీజేపీ అనేది దేశం కోసం , ధర్మం కోసం పని చేసే పార్టీ అని అందుకే అన్ని పార్టీలకు చెందిన కుటుంబాలు ఇప్పుడిప్పుడే బీజేపీ లోకి వస్తున్నారు అని త్వరలో ఖమ్మం జిల్లా మొత్తంలో వేల సంఖ్యలో చేరికలు జరుగుతాయి అని తెలియజేశారు . మేము అభివృద్ధి మార్గంలో ప్రజలతో పాటు నడుస్తాం . అన్ని వర్గాల ప్రజలకు సమాన స్థానం కల్పించే పార్టీ బీజేపీ అని జిల్లా అధ్యక్షులు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో గుత్తా వెంకటేశ్వర్లు , పిట్టల వెంకట నరసయ్య ముదిరాజ్ , రేఖా సత్యనారాయణ యాదవ్ , పమ్మీ అనిత , నల్లగట్టు ప్రవీణ్ కుమార్ , నెల్లూరి బెనర్జీ , వీరవల్లి రాజేష్ , రుద్ర ప్రదీప్ , ఈదుల భద్రం , యార్లగడ్డ రాఘవ , రజిని రెడ్డి , శ్రీరామనేని మణి , కొనతం లక్ష్మీనారాయణ , గోనెల శివ , దోస్వాన్ దాసు , బీజేపీ నాయకులు , కార్యకర్తలు , మహిళా శక్తి , యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

## న్యూలుక్‌తో అలరిస్తున్న శివానీ



ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొత్త కొత్త హీరోయిన్ ప్రేక్షకులను అలరిస్తున్నారు. సినిమా సినిమాకు కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతూ దూసుకుపోతున్నారు. ఇక చాలా మంది హీరోయిన్స్ కు అవకాశాలు చాలా చిత్ర విచిత్రంగా వస్తుంటాయి. కొంతమంది ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుంటున్నారు. మరికొంతమందికి ఈ మధ్య సోషల్ మీడియా పుణ్యమా అని హీరోయిన్ అవకాశాలు అందుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ అలా వచ్చిన వారే.. అయితే ఇప్పుడు మనం చూస్తున్న హీరోయిన్ కూడా విచిత్రంగా హీరోయిన్ గా మారిపోయింది. హీరోయిన్ పాత్ర కోసం ఆడిషన్ కు వెళ్తే అనుకోకుండా హీరోయిన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికే చాలా మంది హీరోయిన్ తెలుగులో రాణిస్తున్నారు వారిలో శివాని నాగరం ఒకరు. ఈ అమ్మడు చేసింది ఒకే ఒక్క సినిమా. శివాని నాగరం నటనా జీవితాన్ని ఆడిషన్‌ల ద్వారా ప్రారంభించింది. ఈ అమ్మడి మొదటి సినిమా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు (2024), ఈ చిత్రంలో సుహాస్ సరసన హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో ఆమె లక్ష్మి అనే పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇన్ స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ పంపారు, నేను హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్ అని వెళ్లాను. అయితే ఆడిషన్ తీసుకున్న తర్వాత హీరోయిన్ గానే తీసుకుంటున్నారు అని చెప్పారు. అయితే మొదటి రోజు షూటింగ్ జరిగే వరకు నేనే హీరోయిన్ అనేది నమ్మలేకపోయా.. అని తెలిపింది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను అలరిస్తుంది.

## లండన్‌లో జాన్వీ అందాల విందు



ఇండస్ట్రీలో కొత్త అందాలు ప్రేక్షకులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కొత్త కొత్త హీరోయిన్ ప్రేక్షకులను అలరిస్తున్నారు. సినిమా సినిమాకు కొత్త హీరోయిన్స్ పరిచయం అవుతూ దూసుకుపోతున్నారు. ఇక చాలా మంది హీరోయిన్స్ కు అవకాశాలు చాలా చిత్ర విచిత్రంగా వస్తుంటాయి. కొంతమంది ఎంతో కష్టపడి అవకాశాలను అందుకుంటున్నారు. మరికొంతమందికి ఈ మధ్య సోషల్ మీడియా పుణ్యమా అని హీరోయిన్ అవకాశాలు అందుకుంటున్నారు. ఇప్పటికే చాలా మంది హీరోయిన్స్ అలా వచ్చిన వారే.. అయితే ఇప్పుడు మనం చూస్తున్న హీరోయిన్ కూడా విచిత్రంగా హీరోయిన్ గా మారి పోయింది. హీరోయిన్ పాత్ర కోసం ఆడిషన్ కు వెళ్తే అనుకోకుండా హీరోయిన్ గా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ఇప్పటికే చాలా మంది హీరోయిన్ తెలుగులో రాణిస్తున్నారు వారిలో శివాని నాగరం ఒకరు. ఈ అమ్మడు చేసింది ఒకే ఒక్క సినిమా. శివాని నాగరం నటనా జీవితాన్ని ఆడిషన్‌ల ద్వారా ప్రారంభించింది. ఈ అమ్మడి మొదటి సినిమా అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు (2024), ఈ చిత్రంలో సుహాస్ సరసన హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాలో ఆమె లక్ష్మి అనే పాత్రలో కనిపించింది. ఈ సినిమాలో తన నటనతో విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. గతంలో ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇన్ స్టాగ్రామ్ ద్వారా మెసేజ్ పంపారు, నేను హీరోయిన్ ఫ్రెండ్ రోల్ కోసం ఆడిషన్ అని వెళ్లాను. అయితే ఆడిషన్ తీసుకున్న తర్వాత హీరోయిన్ గానే తీసుకుంటున్నారు అని చెప్పారు. అయితే మొదటి రోజు షూటింగ్ జరిగే వరకు నేనే హీరోయిన్ అనేది నమ్మలేకపోయా.. అని తెలిపింది. ఇక సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్ గా ఉంటూ అభిమానులను అలరిస్తుంది.

# రాజాసాబ్ టీజర్ విడుదల

### ప్రభాస్ ఫ్యాన్స్‌కు పండగ



రెబల్ స్టార్ ప్రభాస్ 'సలార్', 'కల్కి 2898 ఏడీ' సినిమాలతో బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకున్న తర్వాత మారుతి దర్శకత్వంలో ది రాజా సాబ్ చిత్రం మొదలు పెట్టిన విషయం తెలిసిందే. ఈ చిత్రంతో వింటేజ్ ప్రభాస్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తామని దర్శకుడు మారుతి చాలా బలంగా చెబుతున్నారు. 'ది రాజా సాబ్' నుంచి ఇప్పటి వరకు విడుదలైన స్టిల్స్ చూస్తే అభిమానుల్లో కూడా నమ్మకం బలపడింది. ది రాజా సాబ్ చిత్రం రొమాంటిక్ హారర్ కామెడీ జానర్‌లో రూపొందుతోంది. ప్రభాస్ ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిధి కుమార్ ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. దాదాపు చిత్ర షూటింగ్ పూర్తైనట్టు తెలుస్తుండగా, ఈ మూవీని డిసెంబర్ 5, 2025న విడుదల చేయనున్నట్టు కొద్ది రోజుల క్రితం ప్రకటించారు మేకర్స్ . ఇక చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా కొద్ది సేపటి క్రితం టీజర్ విడుదల చేశారు. ఇది ఫ్యాన్స్ అంచనాలని రెట్టింపు చేసింది. వింటేజ్ ప్రభాస్ ఈజ్ బ్యాక్ అని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఇప్పటి నుండి ఇండియా అంతా 'రాజా సాబ్' మ్యాడ్‌నెస్ చూస్తుంది. ప్రేక్షకులు అందరికీ ఒక విజువల్ ఫీస్ట్. టీజర్ మాత్రం చితక్కొట్టేసింది. ఇన్నాళ్లు వెయిట్ చేసిన దానికి మంచి ప్రతిఫలం దక్కిందని నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. ఫ్యాన్స్ ప్రభాస్ ను ఎలా చూడాలనుకుంటున్నారో మారుతి ప్రభాస్ ను అలా చూపించారు. ట్రైలర్లో చివరి షాట్, డైలాగ్ మాత్రం అందరికీ నచ్చేలా ఉంది. 148 సెకన్ల నిడివి ఉన్న ఈ రాజా సాబ్ టీజర్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ముగ్గురు హీరోయిన్ల గ్లామర్, వారితో ప్రభాస్ చేసిన సీన్లు, కామెడీ, రొమాంటిక్ ట్రాక్ అదిరిపోయింది. ఇక సంజయ్ దత్ వింత గెటప్స్, ఆ రాజ మహల్ చుట్టూ జరిగే కథ, హారర్ ఎలిమెంట్స్ అదిరిపోయాయి అనే చెప్పాలి. వీఎఫ్ఎక్స్ కూడా బాగుంది. ఈ టీజర్‌ను అధికారికంగా విడుదల చేయకముందే ఆన్‌లైన్‌లో లీక్ కావడం, మేకర్స్‌కు ఆందోళన కలిగించింది. లీక్ అయిన కంటెంట్‌ను షేర్ చేసే అకౌంట్లపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరికలు జారీ చేశారు. ప్రభాస్ అభిమానులు ఈ చిత్రంపై భారీ అంచనాలు పెట్టుకున్నారు. ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం ఐదు భాషల్లో వరల్డ్ వైడ్ గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా భారీ హవేలీ సెట్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. 41,256 స్క్వేర్ ఫీట్ విస్తీర్ణంతో ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ రాజీవన్ నంబియార్ ఈ రికార్డ్ స్థాయి హవేలీ సెట్ ను నిర్మించారట.. భారతీయ సినిమా చరిత్రలో మరే హారర్ మూవీకి ఇంత భారీ సెట్ నిర్మించలేదు. ఈ సినిమాతో ప్రభాస్ క్రేజ్ మరింత పెరగనుందని అంటున్నారు.
.




# పవన్ కల్యాణ్‌కు డైరెక్ట్ చేయాలని ఉంది : ధనుష్



టాలీవుడ్ స్టార్ హీరో, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో సినిమా చేయాలని చాలా మంది టెక్నీషియన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. అయితే ఇప్పుడు పవన్ కళ్యాణ్ రాజకీయాలతో బిజీగా ఉండడం వలన సినిమాల సంఖ్య తగ్గించే అవకాశం ఉంది. గతంలో ఆయన కమిటైన మూడు సినిమాలని ప్రస్తుతం పూర్తి చేసే పనిలో ఉన్నాడు పవన్. ఇటీవలే హరిహర వీరమల్లు, ఓజీ చిత్రాల షూటింగ్ పూర్తి చేసిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రం చేస్తున్నాడు. అయితే పవన్ కళ్యాణ్‌ని డైరెక్ట్ చేయాలనే కోరిక తనకి ఉందని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన కుబేర సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో తమిళ స్టార్ హీరో ధనుష్ ఆసక్తికర కామెంట్స్ చేశాడు. తెలుగులో నాకు డైరెక్షన్ చేసే అవకాశం వస్తే, పవన్ కళ్యాణ్ సార్‌ను డైరెక్ట్ చేయాలనుంది అని ధనుష్ చెప్పగానే, ఆడిటోరియం మొత్తమూ ఉర్రూతలూగింది. అభిమానులు ఈలలు, కేకలతో జోరుగా స్పందించారు. పవన్ కళ్యాణ్ పట్ల తన అభిమానాన్ని ధనుష్ ఇప్పటికే ఎన్నోసార్లు వ్యక్తం చేశారు. గతంలోనూ "తెలుగులో నాకు ఇష్టమైన హీరో పవన్ కళ్యాణ్" అని చెప్పిన ధనుష్, ఇప్పుడు మరో అడుగు ముందుకేసి, ఆయనని నేను డైరెక్ట్ చేయాలనుకుంటున్నా అని చెప్పడం అభిమానుల్లో ఆనందం నింపింది. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందుతున్న కుబేర సినిమాలో ధనుష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ చిత్రంలో రష్మిక మందన్నా, నాగార్జున కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రం జూన్ 20న విడుదల కానుంది. ఈ చిత్ర విజయంపై మంచి అంచనాలే ఉన్నాయి. గత రాత్రి జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు దర్శక దిగ్గజం ఎస్.ఎస్. రాజమౌళి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యాంకర్ సుమ తో ధనుష్ చేసిన సరదా సంభాషణ కూడా ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. . ఒకటో తారీఖు కష్టాలు మీకూ ఉంటాయా అని సుమ ప్రశ్నించింది. ధనుష్ బదులిస్తూ నాకు ఎందుకు ఉండవు, పక్కాగా ఉంటాయి. మీరు రూ. 150 సంపాదిస్తే 200 సమస్యలు ఉంటాయి. నేను కోటి సంపాదిస్తే 2 కోట్ల సమస్యలు ఉంటాయి అని ధనుష్ తెలిపారు. ఇక ధనుష్ నటిస్తున్న కుబేర విజయవంతమైతే, ధనుష్ నుంచి మరిన్ని తెలుగు సినిమాలు రావడం ఖాయం అనే నమ్మకం అభిమానుల్లో నెలకొంది.

## మంచులక్ష్మి ఎకిపారేస్తున్న నెటిజన్లు



మోహన్ బాబు ముద్దులు కూతరు మంచు లక్ష్మీ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. హోస్ట్‌గా కెరీర్ తొలినాళ్లలో అదరగొట్టిన మంచు లక్ష్మీ ఆ తర్వాత నటిగా మారింది. వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ ప్రేక్షకులని మెప్పిస్తుంది. ఇదే క్రమంలో హనీరోజ్ మలయాళ స్టార్ హీరో మోహన్ లాల్ తో కలిసి ఓ సినిమా చేసింది మంచు లక్ష్మీ. ఆ సినిమా పేరు మాన్‌స్టర్. ఈ సినిమా సస్పెన్స్ థ్రిల్లర్ గా తెరకెక్కింది. ఈ సినిమాలో మంచు లక్ష్మీ కీలక పాత్ర పోషించింది. అలాగే ఈ సినిమాలో మంచు లక్ష్మీ,హనీరోజ్ లెస్బియన్స్ గా నటించారు. అంతే కాదు ఈ సినిమాలో లక్ష్మీ మంచు, హనీ రోజ్ డీప్ లిప్ కిస్ కూడా ఉంది. ఈ మూవీ క్లైమాక్స్ సీన్ లో లక్ష్మీ మంచు, హనీ రోజ్ లిప్ లాక్ సీన్ ఉండగా, ఇంటిమేట్ సీన్స్ లో ఈ ఇద్దరు రెచ్చిపోయి నటించారు. సినిమా వచ్చి చాలా రోజులే అయినా మరోసారి యూట్యూబ్‌లో ఈ మూవీ సీన్స్ వైరల్ అవుతున్నాయి. ఇక ఇదిలా ఉంటే కరణ్ జోహార్ హోస్ట్ చేస్తూ నిర్మిస్తున్న ఇండియన్ వర్షన్ ది ట్రైటర్స్ లో మంచు లక్ష్మీ కీలక పాత్రలో కనిపిస్తుంది. ఉల్లు ఫ్లాట్ ఫామ్ బోల్డ్ స్టార్స్ కూడా ఇందులో పాల్గొంటున్నారు. అయితే తాజాగా మంచు లక్ష్మీ ఎంట్రీకి సంబంధించిన ఎపిసోడ్ స్ట్రీమ్ కాగా, అందులో ఓ కంటెస్టెంట్‌తో మంచు లక్ష్మీ గొడవపడింది. రామాయణంలో రాముడు నీటిలో చూస్తూ పైన ఉన్న చేపని విల్లుతో కొట్టాడని వాదనకి దిగింది. దీంతో ఎవరు ఈమె? ఏం మాట్లాడుతుంది అంటూ నార్త్ ఇండియన్స్ మంచు లక్ష్మీకి సంబంధించిన క్లిప్పింగ్‌ని సోషల్ మీడియాలో తెగ ట్రెండ్ చేస్తున్నారు. ఈవిడ మహాభారత కథని రామాయణంగా మార్చిందని ట్రోల్ చేస్తున్నారు. ఈ వీడియోలో మంచు లక్ష్మీని చూసిన తెలుగోళ్లు కూడా తెగ తిట్టేస్తున్నారు. ఆ అవతారం ఏంది? ఆ కథేంది? పరువు తీస్తున్నావు కదా అంటూ తిట్టిపోస్తున్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609